RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 320 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శనివారం 08, ఏప్రిల్ 2023

## దేశ ప్రధాని చదువుకున్న వ్యక్తి కావాలి

- విద్య లేకుంటే దేశ రక్షణ కష్టం
- జైలు నుంచి లేఖ విడుదల చేసిన మనీష్ సిసోడియా



న్యూఢిల్లీ,ఏప్రిల్7 (ప్రజా మంటలు) : చదువుకోని ప్రధాన మంత్రితో దేశానికి నష్టమని, నరేంద్ర మోదీకి సరైన విద్యార్హతలు లేకపోవడం దేశానికి అపాయకరమని ప్రస్తుతం జైలులో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత మనీశ్ సిసోడియా హెచ్చరించారు. చదువుకున్న ప్రధాని మాత్రమే దేశాన్ని రక్షించగలడని అంటూ లేక రాశారు. ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ కూడా మోదీ విద్యార్హతలపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో సిసోడియా సీబీఐ, ఈడీ దర్యాప్తును ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. దేశ ప్రజలను ఉద్దేశించి సిసోడియా స్వదస్తూరీతో రాసినట్లు చెప్తూ ఓ లేఖను మిగతా... 2లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

# దమ్ముంటే చర్చకు రండి..!

- సింగరేణి మీద ఎక్కడయిన చర్చకు సిద్ధం.
- నిజాయితీ ఉంటే రావాలని సవాలు చేస్తున్న.
- ప్రధాని పర్యటన సందర్భంగా బిఆర్ఎస్ నిరసనలకు పిలుపు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.
- 11 వేల కోట్ల అభివృద్ధి పనులు ప్రధాని చేతులమీదుగా ప్రారంభం
- ప్రధానిని రాష్ట్రానికి అహ్వానించకుండా సింగరేణిపై బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారం...
- సామాన్య ప్రజానీకాన్ని తప్పుదోవపట్టించవచ్చు కానీ సింగరేణి వారికి నిజాలు తెలుసు.
- మీకు దమ్ముంటే సింగరేణి మీద చర్చకు రండి అని అసెంబ్లీ వేదికగా సవాలు విసిరితే పత్తా లేరు.
- మరోసారి సవాలు విసురుతున్న మీకు నిజాయితీ ఉంటే చర్చకి రండి.
- ఎమ్మెల్యే రఘునందన్ రావు, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, (ప్రజా మంటలు): 6300 కోట్లతో రామగుండంను తిరిగి ప్రారంభించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు చాలా స్పష్టంగా చెప్పారు... 51 శాతం రాష్ట్రం వాటా ఉన్న తరువాత కేంద్రం ఎలా నిర్ణయం తీసుకుంటుంది అని ప్రధాని మాట్లాడారు. దానికి సమాధానం లేదు. కానీ ఇప్పుడు మళ్లీ దుష్ప్రచారం చేస్తున్నారు.
మైన్స్ మినరల్స్ రెగ్యులేశన్ ఆక్ట్ 1957 ప్రకారం యుపిఎ ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారం 216 మైన్స్ కేటాయించడం వల్ల లక్ష 86 వేల కోట్ల నష్టం జరిగింది అని కాగ్ రిపోర్ట్ ఇచ్చింది. 216 మైన్స్ ను రద్దు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.
దీని ఆధారంగా మోదీ సర్కార్ 2015 లో MMRD ఆక్ట్ ని సవరణ చేసింది. దీనికి తెరాస కూడా మద్దతు ఇచ్చింది.
కొత్త చట్టం ప్రకారం మూడు పద్దతుల్లో బొగ్గగనుల కేటాయింపు చేస్తున్నారు. 1. సిమెంట్, ఐరన్, కొల్ ఆధారిత పరిశ్రమలకోసం క్యాపిటివ్ మైన్స్ కి అవకాశం ఇచ్చింది. 2. ఆదాయంలో 14 % రాయల్టీ కడితే టెండర్ లేకుండా డైరెక్ట్‌గా మైన్స్ కేటాయింపు. 4. వేలం పాట. ( ఆదాయంలో 4% రాయల్టీ కట్టాలి)
ఇంత గొప్ప పద్దతి తరువాత కోల్ ఇండియా దేశవ్యాప్తంగా 116 మైన్స్ అల్లోకేట్ చేసుకుంది. తెలంగాణలో కూడా నయిని, న్యూ పాత్రపద, పెనగడప మైన్స్ సింగరేణికి కేంద్రం అలాట్ చేసింది. అయితే తెలంగాణలో ఉన్న నాలుగు మైన్స్ కోసం కెసిఆర్ ఒక్క మాట కూడా అడగలేదు. కేకే6 15.84 MT శ్రావణ పల్లి 160 మిలియన్ టన్నులు, కోయాగుడ 119 MT , సత్తుపల్లి 69.53 MT ఒక్క అప్లికేషన్ పెట్టుకోలేదు. 2019 తరువాత ఓపెన్ ఆక్షన్‌లో సింగరేణి ఎందుకు పాల్గొనలేదు. టెండర్ ఫామ్ కొన్న తరువాత కూడా ఎందుకు టెండర్ వెయ్యలేదు ప్రభుత్వ పెద్దలు సమాధానం చెప్పాలి. ఎవరికి మేలు చేయడానికి పాల్గొనలేదు చెప్పాలి. అరబిందో శరత్ చంద్ర రెడ్డి కోయాలగుడెం 119 MTమైన్‌ను ఎలా దక్కించుకున్నారు జగమెరిగిన సత్యం. తెలంగాణ వచ్చిన తరువాత అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. రాష్ట్రం వచ్చినప్పుడు 3500 కోట్ల బ్యాంక్ నిల్వలతో ఉన్న సింగరేణి ఇప్పుడు 10 వేల కోట్ల అప్పులో కూరుకుపోయింది. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి 20 వేలకోట్ల అప్పు ఉంది. 17 వేల కోట్ల విద్యుత్ బకాయిలు అయితే, మూడు వేల కోట్లు బొగ్గు బకాయిలు.
నిల్వలు ఉన్న సింగరేణినీ ధ్వంసం చేసిన పాపం మీది కాదా ? 1,21,000 ఉద్యోగాలతో కళకళలాడిన సింగరేణి నీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 63 వేల మందికి తగ్గించింది అని కెసిఆర్ విమర్శించారు. మరి మీ హయాంలో 63 వేల మంది ఉద్యోగులు ఉన్న సింగరేణి 43 వేల మందికి పడిపోయింది. కెసిఆర్ గారు మీ హయాంలో పెరిగిందా? తగ్గిందా ? అలా అని బొగ్గు ఉత్పత్తి తగ్గిందా అంటే.. 51 మిలియన్ టన్నుల నుండి 65 మిలియన్ టన్నుల పెరిగింది. అంటే సింగరేణి కార్మికులను తగ్గించి ప్రైవేట్ పరం చేస్తుంది మీరు. సింగరేణినీ ప్రైవేట్ కంట్రాక్టర్స్‌కి మిగతా... 2లో

## కెసిఆర్‌కు పోయేకాలం దాపురించింది

- పోలీసులను అడ్డంపెట్టుకుని వేధింపులు
- నోటీసులు, జైల్లకు భయపడేవాళ్లం కాదు
- సింగరేణిని అప్పులపాలు చేస్తున్న ప్రభుత్వం
- మీడియా సమావేశంలో మండిపడ్డ ఈటెల

హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రజా మంటలు) : నోటీసులకు, జైళ్లకు భయపడబోమని...పోలీసులు ఇచ్చిన నోటీసులపై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఘాటుగా స్పందించారు. బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. నేను టెక్నాలజీకి అప్ డేట్ కాలేదు.. మేసేజ్ లకు రిప్లై ఇవ్వను..ఎవరో ఒక వ్యక్తి వాట్సాప్ చేస్తే.. అది చూడకపోయినా.. నాకు నోటీసులు ఇచ్చారు. వేధించడానికే నోటీసులు ఇచ్చారని దీన్ని బట్టి అర్థం అవుతోందని అన్నారు. సంబంధం లేకపోయిప్పటికీ నోటీసు ఇవ్వడాన్ని ఖండిస్తున్నాను. చట్టం మీద గౌరవం ఉంది. నోటీసులపై వివరణ ఇస్తా. సీఎం కేసీఆర్‌కు పోయే కాలం వచ్చింది. పోలీసులను నమ్ముకున్నోళ్లు బాగుపడరు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని ఈటల ధ్వజమెత్తారు..ఇదే సమావేశంలో సింగరేణి కార్మికుల విషయంపై మాట్లాడారు. సింగరేణి ఎందుకు రూ.10వేల కోట్లు అప్పుల పాలైంది.? తెలంగాణ వచ్చేనాటికి 63 వేల మంది ఉద్యోగులతో కళకళలాడిని సింగరేణి.. ఇప్పుడు 43 వేల మంది ఉద్యోగులకు పడిపోయింది. సింగరేణి పెరిగిందా? తగ్గిందా ?.. 55 మిలియన్ టన్నుల నుంచి 65 మిలియన్ టన్నులకు బొగ్గు ఉత్పత్తి పెరిగింది. బొగ్గు ఉత్పత్తి పెరిగింది..కానీ ఉద్యోగులు తగ్గారు..90 శాతం పనులు ప్రైవేటు కార్మికులకు అప్పగిస్తున్నారు. మిగతా... 2లో



## మరోసారి మాక్ డ్రిల్స్

- దేశవ్యాప్తంగా మరోసారి పెరుగుతున్న కోవిడ్ కేసులు
- 10, 11 తేదీల్లో రాష్ట్రాల్లోని అన్ని ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్స్
- వ్యాక్సిన్ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే: మన్సూఖ్

న్యూఢిల్లీ,ఏప్రిల్7(ప్రజా మంటలు) : దేశవ్యాప్తంగా మరోసారి కోవిడ్ కేసులు పెరుగుతున్న క్రమంలో కేంద్రం అప్రమత్తమైంది. ఈ నెల10, 11 తేదీల్లో రాష్ట్రాల్లోని అన్ని ఆసుపత్రుల్లో ఇన్‌ఫ్రాస్టక్చర్‌లపై మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ప్రభుత్వాలను ఆదేశించింది. అలాగే ఏప్రిల్ 8, 9 తేదీలలో జిల్లా ఉన్నతాధికారులు, వైద్యాధికారులతో కరోనా సంసిద్ధతపై సమీక్షించాలని రాష్ట్రాల ఆరోగ్య మంత్రులను కోరింది. రోజురోజుకు కరోనావైరస్ కేసుల పెరుగుతున్న నేపథ్యంలో... కేంద్ర ఆరోగ్య మంత్రి మిగతా... 2లో

## మళ్లీ ఆందోళనకరంగా కరోనా వ్యాప్తి

- ఒక్కరోజులోనే 14మంది మృత్యువాత



న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 (ప్రజా మంటలు): భారత్‌లో గత కొన్ని రోజులుగా కరోనా వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది. రోజూవారీ కేసుల్లో భారీ పెరుగుదల కనిపిస్తోంది. తాజాగా 6 వేలకు పైనే కొత్త కేసులు నమోదయ్యాయి. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం నుంచి శక్రవారం ఉదయం వరకు మిగతా... 2లో

## పంచాయతీ అవార్డుల్లో.. తెలంగాణ పల్లెల సత్తా

### 27 అవార్డుల్లో 8 తెలంగాణ పల్లెలకు పురస్కారాలు

### కెసిఆర్ దార్శనికత అని అభినందించిన మంత్రులు




హైదరాబాద్,ఏప్రిల్7(ప్రజా మంటలు) : జాతీయ పంచాయతీ అవార్డుల్లో తెలంగాణ పల్లెలు సత్తా చాటాయి. దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాల్లో తెలంగాణ అత్యధిక అవార్డులను గెలుచుకుంది. మొత్తం 27 అవార్డుల్లో 8 పురస్కారాలను తెలంగాణ పల్లెలు కైవసం చేసుకున్నాయి. ఆరోగ్య పంచాయతీ విభాగంలో మొదటి స్థానం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గౌతమ్‌పూర్‌కు దక్కింది. తగినంత నీరు కలిగిన పంచాయతీ విభాగంలో జనగామ జిల్లా నెల్లుట్లకు ప్రథమ స్థానం లభించింది. సామాజిక భద్రతా విభాగంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని కొంగట్‌పల్లి మొదటి స్థానంలో నిలిచింది. మహిళా స్నేహ పూర్వక మిగతా... 2లో



## టీఎస్పీఎస్సీ లీకుల్లో సీఎం కేసీఆర్ హస్తం

**బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ ఛుగ్**

కరీంనగర్, ఏప్రిల్ 7 (ప్రజా మంటలు): టీఎస్పీఎస్సీ లీకుల్లో సీఎం కేసీఆర్ హస్తం ఉందని బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ ఛుగ్ ఆరోపించారు. 30 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌తో కేసీఆర్ ఆడుకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ మంత్రి మిగతా... 2లో

## కరోనా కట్టడి.. వ్యాక్సినేషన్‌లో ముందున్నాం

- కెసిఆర్ ఆదేశాలతో అన్ని చర్యలు తీసుకున్నం
- కేంద్రమంత్రితో మంత్రి హరీష్ రావు వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్7(ప్రజా మంటలు) : ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గనిర్దేశనరలో కరోనా కట్టడిలో, వ్యాక్సినేషన్‌లో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు అన్నారు. కరోనా పరిస్థితులు రాష్ట్రంలో పూర్తిగా అదుపులో ఉన్నాయని, ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందన్నారు. ప్రికాషనరీ డోసులో తెలంగాణ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో ఉన్నట్లు చెప్పారు. అయితే కేంద్రం నుంచి రాష్ట్రానికి వ్యాక్సిన్ల సరఫరా నిలిచిపోవడంతో రాష్ట్రంలో నిల్వలు లేకుండా పోయినట్లు చెప్పారు. దీంతో వ్యాక్సినేషన్ నిలిచిపోయిందన్నారు. రాష్ట్రానికి అవసరమైన వ్యాక్సిన్ డోసులను తక్షణం సరఫరా చేయాలని కోరిన మంత్రి, ఈ విషయంలో ఇప్పటికే కేంద్రానికి లేఖ రాసినట్లు గుర్తు చేశారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలు సైతం తమకు వ్యాక్సిన్ సరఫరా నిలిచిపోయిందని, దీంతో వ్యాక్సినేషన్ కార్యక్రమానికి అంతరాయం కలుగుతున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయ మిగతా... 2లో

## ప్రజానాడి






## 9 ఏళ్లలో రాష్ట్రానికి ఏం ఒరగబెట్టారు..?

- కెసిఆర్ అవినీతిపై ఎందుకు మిన్నకున్నారు
- కెసిఆర్‌తో ఏమైనా మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందా?
- ప్రధాని మోడీ పర్యటన వేళ ప్రశ్నలతో భట్టి లేఖ

మంచిర్యాల,ఏప్రిల్7(ప్రజా మంటలు): మీ 9ఏళ్ల పాలనలో రాష్ట్రానికి కేటాయించిన పథకాలు, ప్రాజెక్టులు ఏమిటని ప్రశ్నిస్తూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సీఎల్పీ నేత మిగతా... 2లో

## తప్పించుకున్న నమిబియా చిరుత పట్టివేత

- తిరిగి కునో నేషనల్ పార్క్‌కు తరలింపు

భోపాల్,ఏప్రిల్7(ప్రజా మంటలు) : మధ్యప్రదేశ్‌లోని కునో నేష నల్ పార్క్ నుంచి తప్పించుకున్న ఒబాన్ అనే మగ నమీబియా చిరుతను అధికారులు విజయవంతంగా పట్టుకుని తీసుకువచ్చారు. గత ఐదు రోజుల క్రితం అంటే ఏప్రిల్ 2న జాతీయ ఉద్యానవనం నుంచి తప్పించుకోవ డంతో అటవీ అధికారులు వేట సాగించారు. ఆ తర్వాత తమ గ్రామంలో చిరుత సంచరిస్తోందని గుర్తించిన మిగతా... 2లో






## వైద్యారోగ్యానికి కెసిఆర్ ప్రాధాన్యం

- శంకర నేత్రాలయాన్ని ప్రారంభించిన కెటిఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రజామంటలు): తెలంగాణలో వైద్య, ఆరోగ్య రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్లలె, బస్తీ దవాఖానలతో పేదల వద్దకే అత్యాధునిక వైద్య సేవలు తీసుకెళ్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్ నార్సింగిలో 225 పడకలతో కొత్తగా ఏర్పాటు చేసిన శంకర ఐ హాస్పిటల్‌ను మంత్రి కేటీఆర్ ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. శంకర మిగతా... 2లో

### మళ్లీ ఆందోళనకరంగా

# కరోనా వ్యాప్తి

**మొదటి పేజీ తరువాయి..**

1,78,533 మందికి కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు చేయగా.. ఏకంగా 6,050 కేసులు బయటపడ్డాయి. ఇది నిన్నటితో పోలిస్తే 13 శాతం ఎక్కువ. గురువారం దేశంలో 5,335 కేసులు వెలుగు చూసిన విషయం తెలిసిందే. ఇలా దేశంలో రోజురోజుకూ కరోనా కేసులు మరింతగా పెరిగి పోతున్నాయి. గత 24 గంటల్లోనే 6,050 కొవిడ్ కేసులు నమోదయ్యాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ కేసులు నిన్నటితో పోలిస్తే 13 శాతం పెరిగాయని తెలిపింది. కరోనా కారణంగా దేశంలో ఒక్కరోజులోనే 14 మంది మరణించారు. దీంతో కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య 28,303కు చేరుకోగా.. కొవిడ్ తో చనిపోయిన వారి సంఖ్య 5,30,943 కు చేరుకుంది. ఇప్పటివరకు కరోనా బారిన పడి, డిశ్చార్జ్ అయిన వారి సంఖ్య 4,41,85,858గా చేరుకుందని ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవ్య వెల్లడించారు. కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం మరోసారి రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలను జారీ చేసింది. కరోనా కేసులపై ఇప్పటికే సమీక్ష నిర్వహించిన ప్రధాని మోడీ.. రాష్ట్రాలు మళ్లీ కరోనా నిబంధనలు పాటించాలని, జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఇదే విషయంపై కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవ్య రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల ఆరోగ్య మంత్రులతో సమావేశం కానున్నారు. రోజువారీ కరోనా పాజిటివిటీ రేటు 3.39 శాతంగా ఉండగా, వారంవారీ పాజిటివిటీ రేటు 3.02 శాతంగా ఉందని మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో మొత్తం 2,334 కరోనా వ్యాక్సిన్‌లను అందించారు. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 2,20,66,20,700 వ్యాక్సిన్‌లు టీకాలు వేసినట్టు స్పష్టం చేశారు.

దేశంలో కొవిడ్ కేసులు మళ్లీ పెరగడానికి ఎక్స్‌బీబీ.1.16 వేరియంట్ కారణమై ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. వైరస్‌లో మ్యుటేషన్లు జరుగుతున్న కొద్దీ ఇటువంటి కొత్త వేరియంట్లు పుట్టుకొస్తూనే ఉంటాయన్నారు. కేసులు పెరుగుతున్నా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆరోగ్యశాఖ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## కరోనా కట్టడి.. వ్యాక్సినేషన్‌లో ముందున్నాం

**మొదటి పేజీ తరువాయి..**

మాట్లాడుతూ.. కావల్సిన వ్యాక్సిన్లు ఆయా రాష్ట్రాలు కొనుగోలు చేసుకోవచ్చని, బహిరంగ మార్కెట్లో పుష్కలంగా వ్యాక్సిన్ నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి చెప్పారు. శుక్రవారం వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కరోనా పరిస్థితులు, సంసిద్ధతపై కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవీయ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ దేశాలు, పలు రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టెస్టింగ్, ట్రేసింగ్, ట్రీటింగ్, వ్యాక్సినేషన్, అప్రాప్రి యేట్ బిహేవియర్ వంటి ఐదంచెల వ్యూహాన్ని పక్కాగా అమలు చేయాలని కోరారు. ప్రికాషనరీ డోసులో తెలంగాణ నంబర్ వన్‌లా ఉంటే, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా హైదరాబాద్ ఫార్మా సంస్థ బయోలాజికల్ ఇ సహకారంతో 15 లక్షల డోసులు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వ్యాక్సిన్ సరఫరా చేసేందుకు ముందుకు వచ్చిన బయోలాజిక్ ఇ ఎండీ మహిమా దాట్లకు ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు ధన్యవాదాలు తెలిపారు.

### టీఎస్పీఎస్సీ లీకుల్లో

## సీఎం కేసీఆర్ హస్తం

**మొదటి పేజీ తరువాయి..**

వర్గం ఆలీబాబా 40 దొంగలుగా తయారైందని మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ రాజ్యాంగం నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తప్పులు కప్పిపుచ్చుకోవ డానికి కేసీఆర్ డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణను కేసీఆర్ భ్రష్టు పట్టిస్తున్నా రని విమర్శించారు. రాష్ట్రంలో లిక్కర్ మాఫియా, లీకేజీ మాఫియా నడుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని..ప్రజా సునామీలో బీఆర్ఎస్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయన్నారు. కరీంనగర్ లో బండి సంజయ్ అత్తగారు వనజ చిత్రపటానికి పూలు సమర్పించి తరుణ్ ఛుగ్ నివాళులు అర్పించారు. బండి సంజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బండి సంజయ్ తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మీ కొడుకు వారియర్..మీరు బాధపడాల్సిన పని లేదు...అంటూ బండి సంజయ్ తల్లిని పరామర్శించారు. ఎంపీని వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారని తరుణ్ చుగ్ ప్రశ్నించారు. అర్ధరాత్రి బండి సంజయ్ ను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. బండి సంజయ్ ఫోన్ ను పోలీసులే దొంగిలించారని ఆరోపించారు. ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బీజేపీ సత్యం కోసం, ధర్మం కోసం పోరాటం చేస్తుందన్నారు. విద్యార్థి, నిరుద్యోగుల తరపున బీజేపీ పోరాడు తుందన్నారు.

## 9 ఏళ్లలో రాష్ట్రానికి ఏం ఒరగబెట్టారు..?

**మొదటి పేజీ తరువాయి..**

భట్టి విక్రమార్క బహిరంగ లేఖ రాశారు. మోదీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో 30 ప్రశ్నలతో కూడిన లేఖను భట్టి విడుదల చేశారు. లేఖలో ప్రధాని మోదీకి భట్టి పలు ప్రశ్నల సంధించారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ ఎందుకు జరపడం లేదు..మీకు కేసీఆర్‌కున్న లోపాయికార ఒప్పందం ఏమిటీ..? కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు జరిగిన సహారా, ఈఎస్ఐ కుంభ కోణాలపై ఎందుకు మౌనం పాటిస్తున్నారు?. కేసీఆర్ కుటుంబానికి సంబంధం ఉన్న మద్యం కుంభకోణం కేసులో పురోగతి ఎందుకు లేదు. మీకు కేసీఆర్‌కు మ్యాచ్ ఫిక్సింగ్ అయిందా..? విభజన హామీలను ఎందుకు అమలు చేయడం లేదు. .గిరిజన యూనివర్సిటీ ఏమైందని అంటూ మోదీకి లేఖలో భట్టి విక్రమార్క ప్రశ్నించారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రస్తుతం పాదయాత్ర నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్రకు బ్రేక్ ఇచ్చారు. అనంతరం విక్రమార్క పాదయాత్రను మొదలుపెట్టారు. ఈ పాదయాత్రకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. భట్టి పాదయాత్ర వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పాదయాత్ర కొనసాగుతోంది. ప్రజల సమస్యలను, వారి బాధలను తెలుసుకుని పాదయాత్ర చేస్తున్నారు. ఇప్పటికే రేవంత్ పాదయాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ వచ్చింది. ఇప్పుడు భట్టి చేపట్టిన పాదయాత్రతో కాంగ్రెస్ మరింత ఊపందుకుంది. దీంతో హస్తం శ్రేణుల్లో నూతనోత్సహం నెలకొంది.

## గుండెపోటుతో యువరైతు మరణం

### బైక్‌పై వెళుతుండగా ఘటన

**కరీంనగర్,ఏప్రిల్7(ప్రజా మంటలు):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. సాంబయ్య పల్లె గ్రామానికి చెందిన సతీష్ (32) అనే యువ రైతు గుండెపోటుతో చనిపోయాడు.శుక్రవారం ఉదయం వ్యవసాయ బావి వద్దకు బైక్ పై వెళుతూ గుండెపోటుకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. స్థానికులు అతడిని ఆస్పత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.

గుండెపోటు పదం వినగానే ప్రస్తుతం ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా గుండెపోటుతో చనిపోతున్నవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నాయి. జిమ్‌లో వ్యాయామం చేస్తూ..వాకింగ్ చేస్తుండగా హార్ట్ ఎటాక్‌తో చనిపోతున్నారు.

# మరోసారి మాక్ డ్రిల్స్

**మొదటి పేజీ తరువాయి..**

మన్సుఖ్ మాండవియా అన్ని రాష్ట్రాలఆరోగ్యశాఖ మంత్రులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని, కరోనాను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. దేశంలోని పలు రాష్ట్రాల్లోని కరోనా వ్యాప్తిపై మన్సుఖ్ మాండవియా ఆరా తీశారు. కరోనా టెస్టులతో పాటు, జీనోమ్ సీక్వెన్సింగ్ గురించి ప్రస్తావించారు. ప్రజలు ఆందోళన చెందకూడదని.. అప్రమత్తంగా ఉండి కోవిడ్ ను అడ్డుకోవాలని సూచించారు. అన్ని రాష్ట్రాల ఆరోగ్యమంత్రులు రివ్యూ మీటింగ్‌లు నిర్వహించాలని తెలిపారు. ప్రికాషనరీ డోసులు పంపిణీ చేయాలని రాష్ట్ర ఆరోగ్య మంత్రి హరీష్ రావు కోరగా..రాష్ట్ర ప్రభుత్వాలే వాటిని కొనుగోలు చేసుకోవాలని చెప్పారు. ఇన్‌ఫ్లుఎంజా -వంటి అనారోగ్యం, తీవ్రమైన శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి... అత్యవసర హాట్‌స్పాట్‌లను గుర్తించాలని మన్సుఖ్ మాండవియా సూచించారు. కోవిడ్ పరీక్షలు, టీకాలను వేగవంతం చేయాలన్నారు. కోవిడ్-19 నివారణ, నిర్వహణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. కోవిడ్ ను అడ్డుకోవాలంటే వ్యాక్సిన్ పంపిణీ, జాగ్రత్తలు తీసుకోక తప్పదన్నారు. అర్హులైన ప్రజలందరికీ..ముఖ్యంగా వృద్ధులకు టీకాలు వేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర ఆరోగ్య మంత్రి సూచించారు. దేశంలో 10 లేదా అంతకంటే ఎక్కువ జిల్లాల్లో 10 శాతానికి పైగా కరోనా కేసులు నమోదవుతున్నాయి. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలలో కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. కర్ణాటక, కేరళలో ఐదు జిల్లాల్లో 5 శాతానికి పైగా కరోనా కేసులు బయటపడ్డాయి. కరోనా కొత్త వేరియంట్ నిశితంగా ట్రాక్ చేస్తున్నామన్నారు. ఓమిక్రాన్ తో పాటు..దాని అనుబంధ కేసుల వ్యాప్తి తక్కువగా ఉన్నాయన్నారు. వీటి వల్ల ఆసుపత్రిలో చేరడం లేదా మరణాల సంఖ్య పెరిగినట్లు నివేదికలు అందలేదన్నారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా



కోవిడ్ నిర్ధారణ పరీక్షలను పెంచాలని సూచించారు. మార్చి 17న 571 కేసులు నమోదైతే...ఏప్రిల్ 7తో ముగిసే సరికి సగటు రోజువారీ కేసుల సంఖ్య 4,188కి పెరిగిందన్నారు. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా 88,503 రోజువారీ సగటు కేసులు నమోదయ్యాయన్నారు. గత వారంలో గ్లోబల్ కేసులు మొదటి ఐదు దేశాల్లో 62.6 శాతంగా ఉన్నాయని తెలిపారు.

## పంచాయతీ అవార్డుల్లో..

# తెలంగాణ పల్లెల సత్తా

**మొదటి పేజీ తరువాయి..**

విభాగంలో సూర్యాపేట జిల్లా ఐపూర్ మొదటి స్థానంలో నిలిచింది. పేదరికం లేని, మెరుగైన జీవనోపాధి పంచాయతీ విభాగంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని మాన్‌దొడ్డి గ్రామపంచాయతీకి రెండో స్థానంలో నిలిచింది. పంచాయతీ విత్ గుడ్ గవర్నెన్స్ విభాగంలో వికారాబాద్ జిల్లా చీమల్దారి గ్రామానికి రెండో స్థానం లభించింది. పచ్చదనం, పరిశుభ్రత విభాగంలో పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌పురి మూడో స్థానం లభించింది. స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల విభాగంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటకు మూడోస్థానం లభించింది. అవార్డులు రావడంపై మంత్రులు ఆనందం వ్యక్తం చేశారు. 27 జాతీయ పంచాయతీ అవార్డులో రాష్ట్రానికి 8 వచ్చాయి. నాలుగు కేటగిరిల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. గ్రామీణాభివృద్ధి సీఎం కేసీఆర్ దార్శనికతకు అవార్డులే నిదర్శనం అని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి, అధికారులకు మంత్రి హరీష్ రావు అభినందనలు తెలిపారు. జాతీయ పంచాయతీ అవార్డుల్లో తెలంగాణ రాష్ట్రం ఉత్తమంగా నిలిచి మరోసారి మెరిసిందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయంలోనూ తెలంగాణ నంబర్ వన్, ఉత్తమ గ్రామ పంచాయతీలు, 100 శాతం ఓడీఎఫ్‌లోనూ తెలంగాణ ప్లలెల్లు నంబర్ వన్‌గా నిలిచాయని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ క్రెడిట్ అంతా



ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్ మానసపుత్రిక పల్లెప్రగతితో గ్రామాల రూపురేఖలు మారాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు ఆయన బృందానికి కేటీఆర్ అభినందనలు తెలిపారు. తెలంగాణలోని పల్లెలకు మరోసారి తొమ్మిది జాతీయ అవార్డులు రావడం అభినందనీయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సీఎం కేసీఆర్,కేటీఆర్ మార్గనిర్దేశకత్వరలో పల్లె ప్రగతికి అవార్డులు దక్కినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ అవార్డుల ప్రకటన అనంతరం మంత్రి ఎర్రబెల్లి స్పందించారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలిచిందన్నారు. ఈ అవార్డుల రావడానికి కృషి చేసిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు, డీఆర్డీవోలు, డీపీవోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, గ్రామ కార్యదర్శులు, పంచాయతీరాజ్ సిబ్బంది, సర్పంచ్‌లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలకు మంత్రి అభినందనలు తెలిపారు. అవార్డులు వచ్చిన గ్రామాలు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, రాని గ్రామాలు అవార్డులు తెచ్చుకోవడానికి పట్టుదలతో పని చేయాలని సూచించారు. గతంలోనూ స్వచ్ఛ,పారిశుధ్య, ఇ-పంచాయతీ, ఉత్తమ గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలు,బహిరంగ మల,మూత్ర రహిత రాష్ట్రం, ఉత్తమ ఆడిటింగ్ వంటి అంశాలలో అవార్డులు వచ్చాయన్నారు. వందశాతం నల్లాల ద్వారా మంచినీటిని అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా,ఫ్లోరైడ్ రహిత రాష్ట్రంగా,అనేకానేక అవార్డులు,రివార్డులు వచ్చాయన్నారు. ఆయా అంశాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని మిగతా రాష్ట్రాలకు కేంద్రం సూచించిందని పేర్కొన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కేసీఆర్ కిట్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు , కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు దేశానికి ఆదర్శంగా నిలిచాయని మంత్రి పేర్కొన్నారు.

# దేశ ప్రధాని చదువుకున్న వ్యక్తి కావాలి

**మొదటి పేజీ తరువాయి..**

శుక్రవారం కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. నేటి యువతకు అనేక ఆకాంక్షలు, ఆశలు, అభిలాషలు ఉన్నాయని, వారు ఏదో సాధించాలని కోరుకుంటున్నారని, అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారని సిసోడియా ఈ లేఖలో తెలిపారు. ప్రపంచాన్ని జయించాలని యువత కోరుకుంటున్నట్లు తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో అద్భుతాలు సాధించాలనుకుంటున్నట్లు తెలిపారు. నేటి యువత ఆకాంక్షలను నెరవేర్చేసామర్థ్యం తక్కువ చదువులు చదివిన ప్రధాన మంత్రికి ఉంటుందా అని ప్రశ్నించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ రోజు రోజుకూ అభివృద్ధి చెందుతోందన్నారు. కృత్రిమ మేధాశక్తి గురించి ప్రపంచం మాట్లాడుతోందన్నారు. అటువంటి సందర్భంలో ప్రధాన మంత్రి మాటలను విన్నపుడు దిగ్భ్రాంతికి గురవుతున్నానని చెప్పారు. డర్టీ డ్రెయిన్‌లో గొట్టం పెట్టి డర్టీ గ్యాస్‌ని తయారు చేసి, దానితో టీ కాచుకోవచ్చునని, ఆహారాన్ని వండుకోవచ్చునని మోదీ చెప్పడం విని తన మనసు విచారంతో క్రుంగిపోతోందని తెలిపారు. డ్రెయిన్ నుంచి వచ్చే డర్టీ గ్యాస్‌తో ఆహారాన్ని కూడా వండుకోవచ్చునా? అని ప్రశ్నించారు. అది సాధ్యం కాదన్నారు. మేఘాల వెనుక ఉన్న విమానాన్ని రాడార్లు గుర్తించలేవని మోదీ చెప్పడంతో యావత్తు ప్రపంచానికి ఆయన బఫూన్ అయ్యారన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు ఆయనను ఎగతాళి చేస్తున్నారన్నారు. మోదీ అల్ప విద్యావంతుడని, సైన్స్ గురించి ప్రాథమిక పరిజ్ఞానం లేదని ప్రపంచమంతటికీ తెలుసునని చెప్పారు. ఇతర దేశాల నేతలు మోదీని ఆలింగనం చేసుకుంటున్నారని, ప్రతి కౌగిలింతకు భారీగా గుంజుకుంటు న్నారని ఆరోపించారు. ఏ కాగితాల మీద ఆయన చేత సంతకాలు పెట్టించుకుంటున్నారో తెలియదన్నారు. మోదీ తక్కువ చదువులు చదివిన వ్యక్తి కాబట్టి ఆయనకు ఏమీ అర్థం కాదన్నారు. తాను విద్యావంతుడిని కానని, గ్రామీణ పాఠశాలలో చదివానని మోదీ ఓ వీడియోలో చెప్పారన్నారు. నిరక్షరాస్యుడవడం, తక్కువ చదువులు చదవడం గర్వించదగిన అంశమా? అని ప్రశ్నించారు. తక్కువ చదువులు చదవడాన్ని గర్వకారణంగా భావించే ప్రధాన మంత్రి ఉన్న దేశం తన పిల్లలకు ఉత్తమ విద్యను అందజేయదని చెప్పారు. మోదీ చదివిన డిగ్రీ, పీజీ సర్టిఫికేట్లను ఇవ్వాలని అరవింద్ కేజ్రీవాల్ సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు. అయితే వాటిని ఇవ్వవలసిన అవసరం లేదని గుజరాత్ హైకోర్టు ఇటీవల తీర్పు చెప్పింది. కేజ్రీవాల్‌కు రూ.25,000 జరిమానా విధించింది. ఢిల్లీ మద్యం విధానం రూపకల్పన, అమలులో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థ ఫిబ్రవరి 26న సిసోడియాను అరెస్ట్ చేసింది. మనీలాండరింగ్ కేసులో ఆయనను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఆయనకు బెయిలు రాలేదు.

### తప్పించుకున్న నమీబియా

## చిరుత పట్టివేత

**మొదటి పేజీ తరువాయి..**

కొందరు గ్రామస్థులు కొందరు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆ తర్వాత అటవీ అధికారులకు సమాచారం అందించారు. చివరకు చిరుత రాంపురాలో ఉన్నట్టుగా గుర్తించిన అధికారులు... చిరుతకు ట్రాన్కిలైజర్ ఇచ్చి, తిరిగి కునో నేషనల్ పార్కుకు తిరిగి తీసుకు వచ్చారు. నమీబియా చిరుత ఒబాన్ ఏప్రిల్ 2 నుంచి తప్పించుకుని.. చుట్టు ప్రాంతాల్లో సంచరించింది. కునో నేషనల్ పార్కుకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న విజయ్ పూర్ ప్రాంతం కనిపించిందని గ్రామస్థులు వెల్లడించారు. ఆ తర్వాత పర్వాటీ బరోడా గ్రామంలో ఓ నదిలో నీరు త్రాగుతూ కనిపించిందంటూ సమాచారం వచ్చింది. చిరుత కదలికలను నిశితంగా పరిశీలించిన అధికారులు.. ఎట్టకేలకు ఎంతో నేర్పుతో దాన్ని పట్టుకున్నారు. నమీబియా నుంచి రెండు విడతలుగా 20 చిరుతలు భారతదేశానికి వచ్చాయి. గతేడాది సెప్టెంబర్ నెలలో 8 చిరుతలను తీసుకురాగా.. ఈ ఏడాది ఫిబ్రవరిలో మరో 12 చిరుతలను తీసుకువచ్చారు.

## వైద్యారోగ్యానికి కెసిఆర్ ప్రాధాన్యం

**మొదటి పేజీ తరువాయి..**

నేత్రాలయ వైద్య సేవలను ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కంటి సమస్యలు ఉన్నవారిని దవాఖానకు తీసుకొచ్చి సేవలు అందించాలనుకోవడం గొప్ప విషయమన్నారు. సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని మంత్రి చెప్పారు. కంటి వెలుగు రెండో దశను ఖమ్మంలో కేరళ, ఢిల్లీ ముఖ్యమంత్రులతో కలిసి సీఎం కేసీఆర్ ఆరంభించారని తెలిపారు. రాష్ట్రంలో గురువారం నాటికి కోటి మందికి కంటి పరీక్షలు పూర్తిచేశామన్నారు. శంకర నేత్రాలయ వాహనాలకు లైఫ్, రిజిస్ట్రేషన్ చార్జీల నుంచి మినహాయింపును ఇస్తున్నామని చెప్పారు.




# కెసిఆర్‌కు పోయేకాలం దాపురించింది

**మొదటి పేజీ తరువాయి..**

కట్టబెట్టే ప్రయత్నం చేశారు. 99% పనులు కాంట్రాక్ట్ కి ఇస్తున్న నీచ చరిత్ర కెసిఆర్‌ది. కోల్ మైన్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో రోజుకు 930/- ఇస్తే, కెసిఆర్ గారి హయాంలో సింగరేణి 430/- మాత్రమే ఇస్తు శ్రమ దోపిడీ చేస్తున్నారు. కార్మికుల కడుపు కొడుతుంది కెసిఆర్.

నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాడిచర్ల ఓపెన్ కాస్ట్ మైన్ ప్రైవేట్‌కి ఇవ్వద్దు అని కొట్లడిన.. కానీ కేసీఆర్ వచ్చాక దానిని AMR సంస్థకు కేటాయించారు.

అది ఎవరి బినామీనో అందరికీ తెలుసు. ప్రైవేట్ వ్యక్తుల మీద ఉన్న శ్రద్ధ సింగరేణి మీద లేదు. ఛాలెంజ్.. సింగరేణి మీద ఎక్కడ అయిన చర్చకు సిద్ధం. ప్రధాని వస్తే తప్పు దోవ పట్టిస్తున్నారు నిరసన చెప్పడం నీచం. మోసపు మాటలు ప్రజలు అర్థం చేసుకుంటున్నారు.

అబద్దాల హోరులో బ్రతుకుతున్నారు.

కెసిఆర్ కి ప్రజలు సరైన సమయంలో కర్రుకాల్చి వాత పెడతారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీ రఘునందన్ రావు, మాజీ ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి, ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ గౌరవ అధ్యక్షులు శ్రీ అశ్వద్ధామ రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీ శుబాష్ తదితరులు పాల్గొన్నారు.

### కెసిఆర్‌కు పోయేకాలం దాపురించింది

**మొదటి పేజీ తరువాయి..**

కోల్ ఇండియాలో ఒక్కో కార్మికుడికి 900లకు పైగా ఇస్తున్నారు. సింగరేణి కార్మికుడికి రూ.430లు మాత్రమే ఇచ్చి.. శ్రమదోపిడి చేస్తున్నారు. సింగరేణి కంపెనీని ఏఎంఆర్ సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చారు. దాని వెనక ఎవరు ఉన్నారో అందరికీ తెలుసు. సీఎం కేసీఆర్ అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్రస్థాయిలో ఈటల రాజేందర్ మండిపడ్డారు.

# సింగరేణిని ఆదానీకి అప్పగించే కుట్ర

### సింగరేణిని ప్రవేటీకరిస్తే ఊరుకోం

### బొగ్గు గనుల వేలాన్ని ఆపాల్సిందే

### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బాల్క సుమన్

**హైదరాబాద్,ఏప్రిల్7 (ప్రజా మంటలు):** సింగరేణి బొగ్గు గనులు వేలానికి పెట్టడం దుర్మార్గమని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. మోదీ దోస్త్ అదానీకి సింగరేణిని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శిం చారు. లాభాల్లో నడుస్తున్న సంస్థను నిర్వీర్యం చేయొద్దని డిమాండ్ చేశారు. సింగరేణి విషయంలో బండి సంజయ్ అబద్దాలు మాట్లాడు తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే మూడుసార్లు వేలం ప్రకటన ఇచ్చినా ఎవరూ ముందుకు రాలేదన్నారు. మళ్లీ నాలుగోసారి 4 బొగ్గు గనుల వేలానికి ప్రకటన ఇచ్చారని చెప్పారు. సింగరేణిని ప్రైవేటీకరించడం లేదని బీజేపీ నేతలు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. సింగరేణిని ప్రైవేటీకరించవద్దని ప్రధాని మోదీకి సీఎం కేసీఆర్ లేఖ రాశారని గుర్తుచేశారు. బండి సంజయ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నా రని విమర్శించారు. సింగరేణిని ప్రైవేటీకరించకపోతే బొగ్గు గనులను సంస్థకు ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. బీజేపీ నేతలు చెప్పిన మాటమీద నిలబడటం లేదని విమర్శించారు. లాభాల్లో నడుస్తున్న సంస్థకు గనులు కేటాయించాలన్నారు. సింగరేణిని అదానీకి అప్పజెప్పడానికి కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీజేపీ నేతలను సింగరేణి ప్రాంతాల్లో తిరుగనివ్వరని హెచ్చరించారు. పేపర్ లీకేజీల వ్యవహారం వెనుక కేంద్రం పెద్దల హస్తం ఉందని బాల్క సుమన్ ఆరోపించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమా డుతున్న ఎవరీ వదలొద్దని ప్రభుత్వాన్ని కోరారు. అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ బండి సంజయ్ అని విమర్శించారు. బీజేపీ పట్ల తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బీజేపీ తెలంగాణ వ్యతిరేక పార్టీ అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ పార్టీ విధానాలన్నీ తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్నాయని చెప్పారు.



ఇదిలావుంటే కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రధాని రాక సందర్భంగా శనివారం సింగరేణి వ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసలకు, మహాధర్నాలకు పిలుపునిచ్చింది. కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను పూర్తిగా ప్రైవేటీకరించి చేతులు దులుపుకోవాలన్న కుట్రలకు పాల్పడుతున్నదని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కే తారక రామారావు మండిపడ్డారు. తాజాగా సింగరేణిలోని బొగ్గు గనులను వేలం వేయాలని కేంద్రం మరోసారి నిర్ణయం తీసుకోవటంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఉద్యమం చేపట్టనున్నట్టు వెల్లడిం చారు. శనివారం మంచిర్యాల, భూపాలపల్లి, రామగుండం కేంద్రాల్లో సింగరేణి కార్మికులతో కలిసి పెద్దఎత్తున మహా ధర్నాలు నిర్వహిస్తామని ప్రకటించారు. సింగరేణి ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఆపాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, కేంద్రం కుట్రపూరితంగా గనుల వేలం ప్రక్రియను మరోసారి తెరపైకి తెచ్చిందని విమర్శించారు. ఇప్పటికే పలుమార్లు గనుల వేలం కోసం ప్రయత్నం చేసినా ప్రైవేటు కంపెనీల నుంచి ఎలాంటి స్పందన రాలేదని, ఇవే గనులను నేరుగా సింగరేణికి కేటాయించాలని అనేక సంవత్సరాలుగా కోరుతున్నా కేంద్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## బి.సి. మహిళ కార్యవర్గం నియామకం

### జగిత్యాల జిల్లా మహిళా అధ్యక్షులుగా గంగం జలజ

**జగిత్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజాల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు బైరీ రవి క్రిష్ణ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఏన్నం ప్రకాష్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు బ్రహ్మోండబేరి



నరేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమి రమణ తదితరులు బీసీ మహిళ సంఘం జిల్లా మరియు పట్టణ కమిటీని ప్రకటించడం జరిగింది. జిల్లా బీసీ మహిళ సంఘం అధ్యక్షులుగా గంగ%శీ% జలజ, జిల్లా ఉపాధ్యక్షురాలు ముసిపట్ల శైలజ లను మరియు పట్టణ బీసీ మహిళ అధ్యక్షురాలిగా మోగులోజి విజయ, ఉపాధ్యక్షురాలు గా సాతరపు పద్మ, నగూరి స్వప్న, కార్యదర్శు లుగా బొమ్మిడి పావని, నన్నే విజయలక్ష్మి, నగూరి రజనీ లను నియమించడం జరిగింది.

## నిట్, థిన్ ఫిల్మ్ సొల్యూషన్స్ (చెన్నై) మధ్య ఎమ్ఓయూ

**హనుమకొండ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వీ రమణారావు, థిన్ ఫిల్మ్ సొల్యూషన్స్ డైరెక్టర్, సీఈవో డాక్టర్ ఎ. సుబ్రహ్మణ్యం ఎంఓయూపై సంతకాలు చేసారు. వరంగల్‌లో ఉపరితల ఇంజినీరింగ్ కోసం కెల్విన్ ప్రోబ్ పై పరిశోధన %ు% అభివృద్ధి ప్రాజెక్ట్‌కు థిన్ ఫిల్మ్ సొల్యూషన్స్




సహకరిస్తుంది. ఉపరితల విశ్లేషణ కోసం కెల్విన్ ప్రోబ్ మెషీన్‌ను అభివృద్ధి చేయడంలో రెండు సంస్థలు కలిసి పని చేస్తాయి. థిన్ ఫిల్మ్ సొల్యూషన్స్ ద్వారా కెల్విన్ ప్రోబ్ మెషిన్ ప్రారంభించబడిందని, నిట్ లోని డా. కె. ఉదయ్ కుమార్, డా. ఆర్. రాకేష్ కుమార్ ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ మరియు ఇసిఇ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.అరుణ్ కుమార్‌లతో కూడిన బృందం డేటా సేకరణ మరియు పేటెంట్లు/పబ్లికేషన్‌లను అభివృద్ధి చేయడంలో పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొ. సిఎస్ఆర్‌కె ప్రసాద్, సలహాదారు (సిఆర్ఆర్ఎం), ప్రొఫెసర్ వి.టి. సోమశేఖర్, ప్రొ. అప్పారావు, ప్రొ. శ్రీహరిరావు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే వేడుకలు...

**జనగామ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జనగామ జిల్లా చీటాకోదూరు గ్రామంలోని విక్టోరియా మెర్సీ మినిస్ట్రీస్ బాప్టిస్ట్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి వి. విద్యాసాగర్, సంఘ పెద్దల ఆధ్వర్యంలో యేసుక్రీస్తు సిలువ మరణాన్ని గూర్చి తెలియజేస్తూ, ప్రపంచానికి ఆయన మరణం



ద్వారా ఎలా విమోచన కలిగిందో తెలిపారు. తాను పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నదని ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందిస్తూ తన సన్మార్గం గురించి వివరిస్తూ తాను శిలువనెక్కిన శుభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ నలభై రోజులు ఉపవాస ప్రార్థనలు చేయుచు ప్రపంచ క్షేమం, అధికారుల క్షేమము కోసం ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనల్లో సంఘ కాపరి, సంఘ పెద్దలు స్త్రీల సమాజం వారు పాల్గొని దేవుని మహిమ పరిచారు.

## బాలాజీ నగర్ రేణుక ఎల్లమ్మ కళ్యాణం

**జనగామ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జనగామ బాలాజీనగర్ లో శ్రీ రేణుకా ఎల్లమ్మ ఐదవ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గంగపూజ, పుట్టమన్ను, ఎల్లమ్మ కథ, పట్నాలు ,అమ్మవారి కళ్యాణం, బోనాలు అనంతరం



అన్నదానం చేశారు. వేలాది మంది భక్తులు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి బోనాలు నైవేద్యాలు, చీరలు, ఒడి బియ్యం, భక్తి శ్రద్ధలతో సమర్పించారు. పూనకాలతో ఒగ్గు పూజారుల డప్పు చప్పులతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమాన్ని ప్రధాన పూజారి ఓ. లింగస్వామి, శ్రీనివాస్ బృందం నిర్వహించింది వారి కళాకృతులు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాత మెరుగు సుధాకర్– సుజాత దంపతులు వారి కుటుంబ సభ్యులు మెరుగు వాసు ,ప్రభాకర్, సురేందర్ లక్ష్మీనారాయణ, దేవరాజ్ లగిశెట్టి కృష్ణమూర్తి, నిర్వహాక కమిటీ మెంబర్స్ దూడల రమేష్ దోసపాటి శ్రీనివాస్, పోగుల జయపాల్ రెడ్డి, రాజారెడ్డి, శోభారాణి, పద్మావతి, సరిత, భవాని, బొడ్డు లక్ష్మి, లోనే మంజుల, మమత, రేణుక, శ్రీలక్ష్మి, కందాటి సునీత, పావని తదితరులు పాల్గొన్నారు.

# బమ్మెరలో బౌద్ధ, జైన ఆనవాళ్లు

- డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి

**జనగామ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామం అతి ప్రాచీనమైన మరియు నాగరికత పొడవునా ప్రాముఖ్యం కల గ్రామంగా తెలంగాణ చరిత్రలో నిల్చిపోతుందని డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. బమ్మెర గ్రామాన్ని పరిశోధించి శిలా యుగ సంస్కృతితో పాటు బౌద్ధ, జైన చారిత్రిక ఆధారాలను గుర్తించిన రత్నాకర్ రెడ్డి జనగామలో శుక్రవారం వెల్లడించారు. బమ్మెర గ్రామంలో బి.సి.ఏ 5 వేల సంవత్సరాల కిందటి ఆదిమానవులు జీవించినట్లు తెలుస్తుంది. బమ్మెర చెరువు మత్తడి పైభాగంలో విశాలమైన పరుబండపై అనేక సంఖ్యలో గ్రూవ్స్ ఉన్నాయి. ముడి రూపంలో ఉన్న శిలలను పగలగొట్టి చేతిలో ఇమిడియేంత పరిమాణంలోకి తెస్తారు. వీటిని రాతి పనిముట్లుగా తయారు చేసుకునే క్రమంలో ,పదును పెట్టుకోవడం,నునుపుగా తయారు చేసుకోవడానికి పూనుకున్నప్పుడు శిలల ఉపరితలంపై పదేపదే రాకడం వల్ల లోతైన బద్దులు ఏర్పడతాయి. పురావస్తు పరిభాషలో వీటిని గ్రూవ్స్ అంటారు. ఆ కాలంలో సాగుచేసిన పొలాలు పరుపు బండ పక్కన ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించనైనది. దంచడానికి నూరడానికి ఉపయోగపడే ఒక రాతి పనిముట్టు ఇక్కడ లభించింది. ఈ గుట్ట నుండి ఆది మానవులు శిలను తొలిచి పెద్ద పెద్ద సమాధులు నిర్మించారు. శివాలయం,పోతన సమాధి, పోతన నీరు తోడిన బావి పరిసరాలలో గతంలో ఉండే సమాధులన్ని సాగులో బాగంగా కనుమరుగైనవి. బమ్మెర గడి నుండి చెరువు వైపుకు వెళ్లే తోవలో ఇంటి గోడలకు నవీనుసుల యొక్క బృహత్ శిలాయుగం నాటి ఎరుపు రంగు కుండ పెంకులు ఉన్నాయి. శివాలయం ముందు మూడు నిలువురాళ్లు ఉన్నాయి. ఇవి బృహత్ శిలా యుగానికి చెందినవి. చెరువుగట్టునే





కమ్మరి వాడ ఉంది. అనంతర కాలంలో శాతవాహనుల కాలం నాటి బౌద్ధ ఆయక స్తంభం యొక్క శకలాలు కనుగొనబడ్డాయి. ప్రసిద్ధ చరిత్ర పరిశోధకుడు ఈమని శివ నాగిరెడ్డి గారు ప్రాథమికంగా ధృవీకరించారు. బమ్మెర సమీప గ్రామంలో ఉన్న గూడూరులో బౌద్ధ స్తూపం ఉన్నట్లు గతంలో ఇదే పరిశోధకుడు తెలియజేశారు. బమ్మెరలోని శివాలయం చాళుక్యుల కాలం నాటిక తెలుస్తుంది 16 స్తంభాలతో నిర్మించిన దేవాలయం ఇది. దక్షిణాముఖ ద్వారం కలదు. ఆలయం పై భాగంలో చాళుక్యులనాటి గ్రానైట్ శిలతో కూడిన నంది విగ్రహం ఉన్నది. నందికి కింద వేదిక కూడా నిర్మించబడింది. ఆలయం పై భాగంలోకి చేర్చడంలో ఉద్దేశ్యం ఏమిటో తెలియదు. చెరువు మత్తడి పరుపు బండపై బలపం రాయికి చెందిన భైరవి శిల్పం జైన యక్షిని శిల్పం పక్క పక్కనే ఉన్నాయి. ఈ విగ్రహాలు అరుదైనవి. భైరవి శిల్పం దిగంబరంగా ఉంది పాలిండ్లు కిందికి జారి ఉన్నాయి. ఇదే పరిశోధకుడు గతంలో కాజీపేట రైల్వే స్టేషన్ పరిసరాలలో భైరవి శిల్పం వెలుగు లోకి తెచ్చారు. జైన యక్షిని శిల్పం యవ్వనం సౌందర్యంతో ఉన్నది.తలభాగం పూర్తిగా ధ్వంసం అయింది . అనేక అభరణాలతో పాటు, పాలిండ్ల మధ్య నుండి ఒక హారం చెక్కబడింది. గతంలో లింగాల గణపురం మండలం నేలపోగుల గ్రామంలో జైన యక్షిణి శిల్పాలను పత్రికాముఖంగా ప్రకటించారు. స్మారక మందిరం ఆనుకొని ప్రాచీన వైష్ణవ ఆలయం ఉన్నట్లు తెలుస్తుంది. 8 అడుగుల ఎత్తైన ద్వారం ఉంది లలాటబింబంగా తిరునామం ఉంది. సీతారామచంద్రులు పాదాలబద్ద ఉంది ద్వారం ముందు ఆళ్వారు విగ్రహం ఉంది ఈ చారిత్రిక ఆధారాలను బట్టి పోతన కాలం నాటికే శివాలయం రామాలయం ఉన్నట్లు తెలుస్తుంది. ఇక్కడే కత్తులు లేదా భూమిని దున్నే నాగలికి అమర్చే కర్రులు చెక్కిన రాతి పలకలు ఉన్నాయి. మత్తడి పై ఉన్న పోచమ్మ గుడిలో ఒక వీరుడి చిన్న శిల్పం ఉంది. పురావస్తు లోతైన పరిశోధన చేయవలసి ఉంది.బమ్మెరలో గ్రామీణ మ్యూజియం ఏర్పాటు చేస్తే ఈ చారిత్రక ఆధారాలకు రక్షణ దొరుకుతుంది. బమ్మెర పర్యాటక అభివృద్ధిలో గుట్ట, సుందరమైన చెరువు కట్ట మత్తడి పరిసరాలను చేరిస్తే, పర్యాటకులు సేద దీరడానికి వీలుగా ఉంటుందని పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## తాట్లవాయి రామస్వామి గోవిందా... గోవిందా...!

- వైభవంగా జరిగిన జాతర

**రాయికల్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామములో స్వయంభుగా వెలసిన శ్రీ సీతారామస్వామి జాతర మహోత్సవం శుక్రవారం ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతర మహోత్సవానికి వచ్చిన భక్తులకు ఆలయ పురోహితులు శ్రీసీతారాముల అనుగ్రహం వల్ల ప్రజలందరికీ సకల శుభములు కలగాలని, ప్రజలందరు సుభిక్షంగా వర్ధిల్లాలని అర్చనలు చేశారు.జాతరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి దర్శించుకుని తన్మయం పొందారు.శ్రీసీతారాముల ఆలయం ఎంతో ప్రాముఖ్యం కలిగినది కావడంతో మండల ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల మండలాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసీతారాములను దర్శించుకుని కోరిన కోర్కెలు తీరాలని ముడుపులు కట్టి ప్రత్యేక పూజలు చేశారు. గతంలో మొక్కుకున్న భక్తులకు కోరిన కోరికలు తీరడంతో ఉదయం పూటనే కుటుంబ సభ్యులతో సమేతంగా దేవాలయం వద్దకు చేరుకుని స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణం ఆవరణంలో వంటలు చేసుకుని తిని తన్మయం పొందారు.కొలిచిన వారి కోరికలు తీరుస్తూ తలచిన వారి తల మీద గొడుగై వరాలు ప్రసాదిస్తున్న శ్రీ సీతారాముల స్వామికి ప్రతి ఏటా భక్తుల సందడి పెరుగుతుంది. జాతరలో భక్తులు రామనామ జపంతో తాట్లవాయి రామస్వామి గోవిందా.... అంటూ స్మరించడంతో దేవాలయం ఆవరణమంతా రామనామ





స్మరణతో మారుమోగింది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## జియాగూడలో ఉచిత వైద్య, ఆరోగ్య శిభిరం

- మెడికల్ క్యాంపులతో పేదలకు ఎంతో మేలు
- ఎమ్మెల్యే రాజాసింగ్
- 659 మందికి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ

**సికింద్రాబాద్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** కార్పొరేట్ సంస్థలు తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ( సీ.ఎస్.ఆర్) నిధులతో నిర్వహించే ఉచిత వైద్య, ఆరోగ్య శిభిరాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు. జియాగూడ గోశాల లోని సమర్ధ నారాయణ మహారాజ ఆశ్రమం లో శుక్రవారం ఉదయం 10 నుంచి మద్యాహ్నం 3 వరకు కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సీ.ఎస్.ఆర్ సహాకారంతో జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు నిర్వహించిన ఉచిత వైద్య, ఆరోగ్య ఔషధ శిభిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్న కోహెన్స్ లైఫ్ సైన్సెస్, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. సామాజిక సేవలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత నిర్వర్తించలన్నారు. నారాయణ మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ వైద్య నిపుణులు క్యాంపుకు వచ్చిన 659 మందికి దయాబెటిస్, బీపీ, ఒబేసిటీ, ఈసీజీ, ఫిజియోథెరపీ, హెచ్.జీ పరీక్షలు నిర్వహించి, మందులను అందచేశారు. తమకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు మందులను అందచేసిన కోహెన్స్ లైఫ్ సైన్సెస్ కంపెనీ, జనహిత సేవాట్రస్ట్ ప్రతినిధులకు స్థానిక జియాగూడ కాలనీ,



బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. జియాగూడ కార్పొరేటర్, శ్రీదర్శన్, కోహెన్స్ సంస్థ కార్పోరేట్ వైస్ ప్రెసిడెంట్ పీసపాటి రవికుమార్, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## బిఎఫ్ హెచ్ఐ బేబీ ఫ్రెండ్లీ హాస్పిటల్ ఇనిషియేటివ్ అక్రిడేషన్ పొందిన జనగామ ఎంసిహెచ్ హాస్పిటల్

**జనగామ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** దేశవ్యాప్తంగా బిఎఫ్ హెచ్ ఐ బేబీ ఫ్రెండ్లీ హాస్పిటల్ ఇనిషియేటివ్ అక్రిడేషన్ పొందిన ఏకైక గవర్నమెంట్ హాస్పిటల్ ఎం సి హెచ్ హాస్పిటల్ జనగామ. దేశవ్యాప్తంగా జరిగిన గత నాలుగేళ్లుగా అక్రిడేషన్ నిర్వహించగా ఇప్పటివరకు దేశంలోని అన్ని రాష్ట్రాలలో నిర్వహించిన వెరిఫికేషన్ లో క్వాలిటీ లో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ కేర్ లో తెలంగాణకే తక్కింది. అన్ని రాష్ట్రాలలోకెల్లా నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ సీఎం కేసీఆర్ దిశా నిర్దేశంలో అమలు పరుస్తున్న విధి విధానాలు ఇందుకు నిదర్శనం. సిబ్బంది అంకిత భావంతో పనిచేస్తూ ప్రభుత్వ కీర్తిని పెంపొందించేలా పనిచేస్తూ అహర్నిశలు ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దుతున్నారు. మంత్రి హరీష్ రావు,సారథ్యంలో ఇది సాధ్యమవుతుందని నిరూపించారు. సిబ్బందికి అభినందనలు తెలిపిన మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్లానింగ్ కమిషన్ వాయిస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి. ఇప్పటివరకు దేశం మొత్తంలో కేవలం పది హాస్పిటల్స్ కి మాత్రమే బిఎఫ్ హెచ్ఐ అక్రిడేషన్ ఉంటే మార్చి నెలలో దేశవ్యాప్తంగా రెండు హాస్పిటల్స్ కి మాత్రమే ఈ అక్రిడేషన్ వచ్చింది. దేశం మొత్తంలో అన్ని రాష్ట్రాలలో జరిగిన అక్రిడేషన్ లో ఒకే ఒక ప్రభుత్వ ఆసుపత్రి ఎం సి హెచ్ జనగామ కు రావడం సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యను జిల్లా వైద్య అధికారులను వారు అభినందించారు.

## గోసేవా విభాగం - తెలంగాణ

### గో విజ్ఞాన పరీక్షలో భాగస్వామ్యులు కండి

**జగిత్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని ఓంకార్ భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ.... భారతీయ గోవుల వైజ్ఞానిక విశేషాలు, ప్రత్యేకతలు, ధార్మిక, వైదిక విజ్ఞానము గురించి, ఆరోగ్యం తదితర విషయముల పై ప్రభావం, ప్రపంచంలో నేటి ఆవశ్యకతల గురించి తెలుసు కొనుటకై



ఈ పరీక్షలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ పరీక్షలు ఆన్లైన్లో జరుగుతాయని అందుకుగాను గూగుల్ లోకి వెళ్లి గోవిగ్యన్.ఇన్ అని టైప్ చేసి లోకివేల్లి పరీక్ష రాయవలసి ఉంటుందని తెలిపారు. ఈ పరీక్షకు యువకులు, మహిళలు, ఉద్యోగస్తులు, అందరు వ్రాయవచ్చునని తెలిపారు. ఈ పరీక్ష ఈనెల 6 నుండి 12వ తేదీ వరకు జరుగుతాయని భారత్ మరియు విదేశాలలోని ఉన్నవారు కుడా పాల్గొనవచ్చునని తెలుగు, హిందీ, ఆంగ్లము, 3 భాషలలో – ఆన్లైన్ లో పరీక్ష రాయవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు నాయకులు మామిడాల రాములు, తవు టు రామచంద్రం, బిరెల్లి సంతోష్ కుమార్, జిల్లా గోసేవా ప్రముఖ్, బర్థపు శ్రీనివాస్, నగర గోసేవా జిట్టవేణి అరుణ్, త్రిలోక్, నరేందర్ రాజు, నరేంద్రుల శ్రీనివాస్, తదితరుల పాల్గోన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్బంగా అవగాహన ర్యాలీ

**కోరుట్ల ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** 75వ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరట్ల ఐఎంఏ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రేగొండ రాజేష్, జగదీశ్వర్లు మాట్లాడుతూ.... వైద్యో నారాయనో హరి ఇది శాస్త్ర వచనం అని ఆరోగ్యాన్ని




కాపాడుకోవడము ప్రజలందరి కర్తవ్యం. ఆరోగ్యమే మహా భాగ్యం హెల్త్ ఫర్ అల్ అందరికి ఆరోగ్య అవగాహన కల్పించడానికే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని ప్రజలందరూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ కొత్తగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డా. అనూప్ రావు, ఐఎంఏ కోశాధికారి డా. అన్వేష్, డా. దిలీప్ రావు, డా. మహాదేవ్, డా. ప్రభాకర్, డా మనోజ్, డా ఇంద్రనీల్, డా. రవికిరణ్, డా. నరేష్, డా. సాజీద్, డా. రాజేందర్, డా. రంగనాథ్, మహిళా డాక్టర్లు, డా. స్వేతి అనూప్, శ్రీలత, హర్షిత, అనూరాధ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# హితోక్తులతో ప్రజలను మభ్య పెట్టలేం!

అవినీతి, బంధుప్రీతి నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకుగాను బీజేపీ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడానికీ వెనకాడదని ప్రధాని మోదీ స్పష్టం చేసిన వేళ..అవనీతి అంటే ఏమిటో నిర్వించుకోవాల్సి ఉంది. దేశంలో అవినీతితోపాటు వంశపారంపర్య రాజకీయాలపై పోరాడేందుకు కట్టుబడి ఉన్నామన్న వ్యాఖ్యలు స్వాగతించదగ్గవే. అయితే ఈ క్రమంలో సొంత పార్టీ అవినీతితో పాటు..ఆశ్రిత పక్షపాతం చూపుతున్న మోడీ తీరుపైనా చర్చించాలి. ఆదానీకి మేలుచేస్తున్న కేంద్రం ఈ విషయంలో మాత్రం చర్చించడంలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు తుడిచిపెట్టుకుపోయినా పట్టించుకోని ప్రధాని మోడీ.. ప్రజలను మాత్రం మభ్య పెట్టే మాటలతో ఇంకా మోసం చేయడం తగదు. ఆదానీకి ప్రభుత్వ పరంగా సాయం చేయడం అంటే అది ఓ రకంగా ప్రజలను మోసం చేయడమే. అవినీతికి పాల్పడడమే అవుతుంది. ఆదానీ అక్రమాలపై పార్లమెంట్ చర్చించకపోవడం కూడా ప్రజలను వంచించడమే కాగలదు. ఈక్రమంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవంలో ప్రధాని మోడీ చేసిన ప్రసంగం కేవలం తనను తాను పొగడుకోవడం తప్ప మరోటి కాదు. బీజేపీకి దేశమే ముఖ్యమని, సర్వస్వమని చెబుతున్న మోడీ..అందుకు అనుగుణంగా నడుచుకుంటున్నామా లేదా అన్నది విశ్లేషించుకోవాలి. ఆత్మ విశ్లేషణ లేకుంటే ఎన్ని మాటలయినా మాట్లాడుకోవచ్చు. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు బంధుప్రీతి, కుటుంబ పాలన, కులతత్వం, ప్రాంతీయవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించే ముందు సొంత పార్టీలో ఇలాంటివి ఏమయినా ఉన్నాయా అన్నది కూడా సమీక్షించాలి.విపక్షాలు ఉనికి కోసం పోరాడుతున్నాయని.. అందుకే బీజేపీ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని కొట్టి పారేసినంత మాత్రాన కళ్లకు కనపడే అవినీతి ని తుడిచిపెట్టలేమని కూడా గుర్తించాలి. ఇకపోతే దేశమే తమకు ముఖ్యమని చెబుతూ పదేపదే దేశభక్తి గురించి మాట్లాడుతూ... సమస్యలను పక్కదారి పట్టించలేమని గుర్తించాలి. దేశభక్తికి నిర్వచనం ఏమిటి.. దేశభక్తి అంటే ప్రజలను పీల్చి పిప్పి చేయడమా...అన్నది తేలాల్సి ఉంది. ప్రజలంతా ఇప్పుడు ప్రధాని మాట్లాడుతున్న దేశభక్తిపై చర్చించాలి. దేశం కోసం ఇక్కడి ప్రజలు ప్రాణాలు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారు. కానీ అందుకు బిజెపి సిద్దంగా ఉందా లేదా తేల్చుకోవాలి. దేశభక్తితో పాలన చేయాలి కానీ ప్రజలను తిండికి లేకుండా, పనికి లేకుండా, ఆదాయం లేకుండా చేసి పన్నులతో, వడ్డింపులతో చంపడం ఏ దేశభక్తో చెప్పాలి. దేశభక్తికి బీజేపీ ప్రతీక అని ప్రధాని మోదీ పేర్కొన్న తీరు చూస్తుంటే మిగతా వారికి దేశభక్తి లేదన్న అహంకారపూరిత తీరు కనిపిస్తోంది. దేశభక్తి అంటే దేశం గతంలో ఎన్నడూ ఎదుర్కొనని సమస్యలను ఎదుర్కోవడమా అన్న సందేహం కలుగుతోంది. ప్రత్యర్థి పార్టీలది కుటుంబ భక్తి అని ఎద్దేవా చేసే ముందు దేశభక్తి కలిగిన పాలకులు దేశంకోసం ఏంచేస్తున్నారో



ఆత్మపరిశీలన చేసు కోవాలి. వారసత్వ పార్టీలు ప్రజాస్వామ్యానికి అతి పెద్ద శత్రువులని, ప్రజలు కూడా క్రమంగా దీనిని గ్రహిస్తున్నారని మోడీ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగం మంచిదే అయినా.. ప్రజలకు ఏంచేస్తే మంచిదో కూడా చెబితే బాగుండేది. వారసత్వ పార్టీలు అంటేనే కుటుంబ పాలనకే అంకితం. నిజంగానే రాజ్యాంగ విలువలంటే వాటికి లెక్కే లేదు. ఈ పార్టీలు వేర్వేరు రాష్ట్రాల్లో ఉన్నప్పటికీ తమ తమ అవినీతి, దుష్కృ త్యాలను కప్పిపుచ్చుకుంటుంటున్నాయి. పైగా వాటి ఏలుబడిలో స్థానిక సంస్థల నుంచి పార్లమెంటు వరకు కొన్ని కుటుంబాలే ఆధిపత్యం చలాయిస్తాయి. నైపుణ్యం కలిగిన యువతను రాజకీయాల్లోకి రానివ్వడం లేదు. ఆయా పార్టీల అన్యాయాలు, దురాగతాలపై పోరాడాల్సిందే. నిజానికి వారసత్వ రాజకీయాలను ప్రజలు కూడా స్వాగతించడం లేదు. రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన మోడీ నోట్లు రద్దుతో తొలిసారిగా ప్రజలను దెబ్బతీసారు. తరవాత జిఎస్టీతో మలిదెబ్బ వేశారు.ఆ తరవాత పెట్రో ధరలతో వాతలు పెడుతున్నారు. ఇబ్బడిముబ్బడిగా పన్నులతో బాదుతున్నారు. పేదలు చెమటోడ్చి తిండితిన కుండా ఇన్సూరెన్స్ చేసుకునే వాటిపైనా జిఎస్టీ బాదుడు దారుణం కాక మరోటి కాదు. తాజాగా ఇన్సూరెన్స్ డబ్బులపైనా టాక్స్ వసూలు చేయాలనుకోవడం పేదలను దెబ్బతీసే దేశభక్తి అనాలా అన్నది మోడీ చెప్పాలి. ఇలా ప్రజలకు వాతలు పెట్టే బదులు ఖర్చులు తగ్గించడం,అనుత్పాదక పథకాలను ఎత్తేయడం గురించి ఎందుకు ఆలోచించడం లేదో చెప్పాలి. బిజెపి అధికారంలోకి వచ్చాక ఏ రంగమయినా బాగుడిందా అంటే ఏదీ లేదనే చెప్పాలి. బీజేపీ నేతలు ప్రతీది దేశం కోసం.. ధర్మం కోసం అంటూ ఇంకా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే మంచిది కాదు. పెట్రోధరల పేరిట చేస్తున్న దోపిడీని సైతం దేశం కోసం.. దేశభక్తికోసమని నమ్మించే చర్యలను మోడీ మానుకుంటే మంచిది. ఇటీవల వరుసగా పెరుగుతున్న పెట్రోల్ ధరలపై పార్లమెంటులో ఎందుకు చర్చించలేదో చెప్పాలి. అంతర్జాతీయంగా చవక ధరలకు పెట్రో ఉత్పత్తులను కొని అధిక ధరలకు దేశ ప్రజలకు అమ్మే క్రమంలో వేస్తున్న సుంకాలను ఏమనుకోవాలి. ప్రభుత్వం అంటే ప్రజలకు మంచిపాలన అందించడం తప్ప దళారి వ్యవహారాలు కాదని గుర్తించాలి.

అటు కేంద్రం,ఇటు రాష్ట్రాలు ఇష్టం వచ్చినట్లుగా వేస్తున్న పన్నులతో సామాన్యులు ఎంత దుర్భరంగా బతుకీడుస్తున్నారో ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఏనాడైనా పరిశీలించిందా అన్నది చెప్పాలి. పన్నుల పేరుతో బహిరంగంగా చేస్తున్న దోపిడీని దేశ గౌరవాన్ని పెంచే చర్య అవుతుందా అన్నది చెప్పాలి. పెట్రో,గ్యాస్ ధరలు, ఇన్సూరెన్స్ పథకాలపై జిఎస్టీ వాయింపు వంటి తిరోగమన చర్చలకు చరమగీతం పాడాలి. పన్నులపై కేంద్ర,రాష్ట్రాలు సమీక్షించాలి. ప్రజలపై పడుతున్న భారాలను తగ్గించే ప్రయత్నం చేయాలి. అప్పుడే ఎన్ని హితవచనాలు పలికినా వాటికి విలువ ఉంటుందని మోడీ గుర్తిస్తే మంచిది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## సోమరి

రంగడు సోమరిపోతు. అతని తల్లి, తండ్రి సోమరితనం వద్దని ఎంత మొత్తుకున్నా అతడు వినలేదు. ఒకరోజు రంగడు తన తల్లి దండ్రులు, బంధుమిత్రులతో వన భోజనానికి వెళ్ళాడు. అక్కడ ఆ కొండలు, వాగులు ,చెట్లు, ఆకాశంలోని ఆ తెల్లని మేఘాలు చూసి అందరూ పరవశించిపోయారు. కానీ రంగడు మాత్రం ఒక రాయి పైన ఒంటరిగా కూర్చొని దిక్కులు చూస్తూ ఉండిపోయాడు .



అప్పుడు అతని తల్లి వచ్చి అతడిని భోజనం వడ్డించడానికి సాయం చేయమని అడిగింది. అతడు ససేమిరా అన్నాడు. తనకు ఒంటరిగా ఉండడమే ఆనందమని, పనిచేయడం చేతకాదని తన తల్లితో అన్నాడు. ఆ తర్వాత అతని బంధువులు వచ్చి అతన్ని తినడానికి రమ్మని పిలుచుకుని వెళ్లారు.

భోజనం అయిన తర్వాత ఆ బంధువులు కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. ఆ సాయంత్రం వారు అక్కడ ఒక పండ్ల చెట్టు వద్దకు వెళ్లారు. అక్కడి యజమానిని అడిగి ఆ పండ్లను తెంపుకొని తినాలని అనుకున్నారు. ఆ యజమాని కూడా అందుకు అంగీకరించాడు. ఆ తర్వాత వారిలో ఒక వ్యక్తి పళ్ళ చెట్టును ఎక్కి దాని కొమ్మలను ఊప సాగాడు. ఆ పండ్లన్నీ కింద రాలుతున్నాయి. వాటిని అందరూ ఏరుకోసాగారు. కానీ రంగడు మాత్రం దూరంగా ఒక ఎత్తైన చోట కూర్చొని తనకే వారు పండ్లను ఇస్తారని అనుకున్నాడు. అందరూ ఆ పండ్లను తిన్నారు. కానీ ఎవ్వరూ రంగనికి ఒక్క పండును కూడా ఇవ్వలేదు.

అప్పుడు రంగడు వారితో "ఇదేంటయ్యా !నాకు ఒక్క పండు కూడా ఇవ్వలేదు. అన్ని మీరే తింటారా! ఇది చాలా అన్యాయం" అని అన్నాడు. అప్పుడు అతని తల్లి "ఒరేయ్ ! ఇలా ఒంటరిగా సోమరి వలె కూర్చుని ఉండక, అందరిలో కలిసి తిరిగితే ఎంతో ఆనందంగా ఉంటుంది రా! అందరూ పండ్లను ఏరుకొని తింటుంటే నీవు ఇక్కడ ఇలా ఒంటరిగా కూర్చుంటే నాకు ఏం బాగా లేదు. అదీగాక నీవు ఇక్కడ ఒంటరిగా ఉంటే, నీకు ఆ పండ్లను ఎవరు తెచ్చి యిస్తారు? ఇతరులకు నీవు సాయపడితే వారు కూడా నీకు పండ్లను ఇచ్చేవారు. ఈ సోమరితనాన్ని వదిలిపెట్టు "అని అంది.

ఆమె మాటలు విని బంధువులు కూడా అదే మాటను అతనితో అన్నారు.

అప్పుడు రంగనికి విషయం అర్థమైంది . "అమ్మా! నేను ఆ పండ్లను స్వయంగా ఏరుకొనలేదనేగా మీరు అందరూ అంటున్నారు. నీవు వడ్డించడానికి పిలిస్తే సాయం చేయటానికి రాలేదనే వీరందరూ నాకు పండ్లను ఇవ్వలేదు.అందుకే మీ అందరికీ నేను అంటే ఏమిటో ఇప్పుడే చూపిస్తాను. ఉండండీ! ఇదిగో! ఇప్పుడే నేనే స్వయంగా ఆ చెట్టును ఎక్కి దాని కొమ్మలను ఊపి ఆ పండ్లను ఏరుకొని తెచ్చి మీ అందరికీ వాటిని ఇస్తానులే! "అంటూ ఆ చెట్టు వద్దకు వెళ్లాడు.

తర్వాత రంగడు దాని యజమానిని అడిగి తానే స్వయంగా ఆ చెట్టుని ఎక్కి ఆ కొమ్మలను ఊపి ఆ పండ్లను ఏరుకొని తెచ్చి వారందరికీ ఇచ్చాడు. అప్పుడు అందరూ రంగడిని అభినందించారు. అందరూ తనను అభినందిస్తుంటే రంగనికి ఎంతో ఆనందమైంది. నాటినుండి రంగడు సోమరితనాన్ని వదిలి తాను కష్టపడి ఇతరులకు సాయం చేయడం ప్రారంభించాడు.

- సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
ధర్మపురి, 9908554535

# దేశానికి గొడ్డలిపెట్టుగా కార్పోరేట్ విధానం

దేశంలో లౌకికత్వ పరిరక్షణ కోసం ఉధృతంగా.. రాజీలేని పోరాటాలు చేయటం ద్వారానే హిందూ మతోన్మాదానికి అడ్డుకట్ట వేయగలమని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అభిప్రాయపడ్డారు. బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆరెస్సెస్ ఆదేశాలకు అనుగుణం గా మరింత దూకుడుగా హిందూత్వ అజెండాను అమలు



చేస్తోందని తెలిపారు. ఆదానీ వ్యవహారంలో పార్లమెంట్ సమయం వృధాగా పోయినా ప్రధాని మోడీ బాధపడడం లేదన్నారు. ఆదానీని రక్షించేందుకే ఆయన తాపత్రయం అని మండిపడ్డారు. ఇంత నిస్సిగ్గుగా గతంలో ఏ ప్రధాని కూడా పనిచేయలేదన్నారు. అలాగే సరళీకృత ఆర్థిక విధానాలను గతం కన్నా రెట్టింపు వేగంతో అమలు చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాదం, కార్పొరేట్ విధానాలను ఒక గొలుసులాగా కలిపి అమలు చేస్తోందని అన్నారు. ఆశ్రిత పెట్టుబడిదారీ విధానంతో ప్రభుత్వరంగ సంస్థలను యథేచ్ఛగా అమ్ముతున్నదని తెలిపారు. అదే సమయంలో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ... దానికి పునాదులైన లౌకిక ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థ, సామాజిక న్యాయం, ఆర్థిక స్వావలంబన అనే మౌలికాంశాలకు తూట్లు పొడుస్తున్నదని హెచ్చరించారు. రాజ్యాంగ సంస్థలైన న్యాయ వ్యవస్థ, ఎన్నికల సంఘం, సిబిఐ, ఈడీ తదితరాలకు ఉన్న స్వతంత్రను భంగపరుస్తూ వాటిని తన అధీనంలోకి తెచ్చుకున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కన్నూరులో జరుగుతున్న సిపిఎం మహాసభల సందర్భంగా ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు. మరోవైపు అడ్డూ అదుపూ లేకుండా పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో ప్రజానీకంపై ఆర్థిక భారాలు నానాటికీ పెరిగిపోతున్నాయని ఏచూరి అన్నారు. ఐదు రాష్ట్రల ఎన్నికల అనంతరం... ఇప్పటివరకూ 14 సార్లు పెట్రో ధరలు పెరిగాయని గుర్తు చేశారు. కోవిడ్ కంటే ముందే దేశంలో ఆర్థిక సంక్షోభం మొదలైందనీ, కరోనా సమయంలో అది మరింత తీవ్ర రూపం దాల్చిందని తెలిపారు. ఒకవైపు దారిద్యం, ఆకలి, నిరుద్యోగం తాండవిస్తుంటే మరో వైపు కార్పొరేట్లు, బడాబాబులు లక్షల కోట్ల సంపదను పోగేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కోవిడ్ సమయంలో ఇది మరింత నగంగా బయటపడిందన్నారు. ప్రజల గురించి పట్టించుకోని మోడీ సర్కార్... పెద్దలకు మాత్రం లక్షల కోట్ల మేర రాయితీలనిచ్చిందని వివరించారు. వామపక్షాల నాయకత్వంతో కూడిన పోరాటాలే మతోన్మాదానికి నిజమైన విరుగుడని ఆయన వ్యాఖ్యానించారు. బిజెపిని ఒంటరిపాటు చేయటం, దాన్ని ఓడించటమనేవి ఇప్పుడు దేశానికి అత్యంత అవసరమని తెలిపారు. ఎన్నికల ద్వారానే ఆ పార్టీని ఓడించటమనేది కాకుండా రాజకీయ సైద్ధాంతికతతో పాటు సామాజిక, సాంస్కృతిక రంగాల్లో కూడా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇందుకోసం వామపక్షాలు, సిపిఎం తమ బలాన్ని పెంచు కొని పీడిత ప్రజల కోసం పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సరళీకృత ఆర్థిక విధానాలకు ప్రత్యా మ్నాయంగా ప్రజలకు ఉపయోగపడే విధానాలతో ముందుకెళుతున్నదని చెప్పారు. ఫలితంగా మానవాభివృద్ధి సూచికల్లో అగ్రగామిగా నిలిచి ప్రపంచం దృష్టిని తనవైపునకు తిప్పుకుందని ప్రశంసించారు.

# స్వతంత్ర భావుకుడు శంకరంబాడి

## ఏప్రిల్ 8..శంకరంబాడి సుందరాచారి వర్ధంతి

శంకరంబాడి సుందరాచారి (ఆగష్టు 10, 1914 – ఏప్రిల్ 8, 1977) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి మల్లె పూదండ రచయిత.

శంకరంబాడి సుందరాచారిని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము ప్రసన్న కవి అని గౌరవించింది. ఆయనను సుందరకవి, భావకవి అనీ, అహంభావకవి అనీ కూడా అనేవారు.

సుందరాచారి, 1914 ఆగష్టు 10 న తిరుపతిలో జన్మించాడు. అతని మాతృభాష తమిళం. మదనపల్లెలో బిసెంట్ థియొసాఫికల్ కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు చదివాడు. చిన్నతనం నుండే ఆయన స్వతంత్ర భావాలు కలిగి ఉండేవాడు. సనాతన సంప్రదాయాలను



వ్యతిరేకించే వాడు.కన్న తండ్రి మందలిస్తే, కోపం తెచ్చుకుని, పంతానికి పోయి, ఇంటి నుండి బయటికి వెళ్ళి పోయాడు.

భుక్తి కొరకు ఎన్నో పనులు చేసాడు. తిరుపతిలో హొటలు సర్వరుగా పనిచేసాడు. రైల్వే స్టేషనులో కూలీగా కూడా పనిచేసాడు. ఆంధ్ర పత్రికలో అచ్చుదోషాలు దిద్దేవాడిగా, ఉపాధ్యాయుడిగా, పాఠశాల పర్యవేక్షకుడిగా ఎన్నో వైవిధ్య భరితమైన పనులు చేసాడాయన.

అమితమైన ఆత్మవిశ్వాసం ఆయన సొంతం. ఒకసారి ఏదైనా పని వెతుక్కుందామని మద్రాసు వెళ్ళాడు. ఆంధ్ర పత్రిక ఆఫీసుకు వెళ్ళి పని కావాలని అడిగాడు. దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వర రావు పంతులు "నీకు తెలుగు వచ్చా" అని అడిగాడు. దానికి సమాధానంగా "మీకు తెలుగు రాదా" అని అడిగాడు. నివ్వెర పోయిన పంతులుతో నేనిప్పటి వరకు తెలుగు లోనే కదా మాట్లాడాను, అందుకే మీ ప్రశ్నకు సమాధానం ఎలా ఇవ్వాలో తెలియ లేదు అని అన్నాడు. ఆంధ్ర పత్రికలో ఉద్యోగం చేస్తుండగా, ఒక ప్రముఖునిపై పద్యం వ్రాయవలసి వచ్చింది. నేను వ్యక్తులపై పద్యాలు వ్రాయను అని భీష్మించుకుని, దాని కోసం ఆ ఉద్యోగాన్ని కూడా వదులుకున్నాడు సుందరాచారి. తరువాత విద్యాశాఖలో పాఠశాల పర్యవేక్షకుడిగా పనిచేసాడు. నందనూరులో ఉండగా ఒకసారి పాఠశాల సంచాలకుడు వచ్చాడు. ఆ సంచాలకుడు సుందరాచారిని బంట్రోతుగాను, బంట్రోతును సుందరాచారిగాను పొరబడ్డాడు. దానికి కోపగించి, సుందరాచారి ఆ ఉద్యోగానికి తక్షణమే రాజీనామా చేసాడు.

ప్రేమించి పెళ్ళి చేసుకున్న భార్య వేదమ్మాళ్ మనో వ్యాధిగ్రస్తురాలైన కారణంగా ఆయన వేదన చెంది, జీవిత చరమాంకంలో ఒక రకమైన నిర్లిప్త జీవితం గడిపాడు. తాగుడుకు అలవాటు పడ్డాడు. సుందరాచారి 1977 ఏప్రిల్ 8 న తిరుపతి, గంగుండ్ర మండపం వీధిలో నివాస ముంటున్న ఇంట్లో మరణించాడు.

2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తిరుపతి పట్టణం తిరుచానూరు రోడ్డులోని అన్నపూర్ణేశ్వరి సర్కిల్‌లో సుందరాచారి జ్ఞాపకార్థం, ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆయన పట్ల కృతజ్ఞతాసూచకంగా విగ్రహం దగ్గర ధ్వనివర్ధకం ద్వారా నిరంతరం మా తెలుగు తల్లికీ పాట నిరంతరంగా ధ్వనించే ఏర్పాటు చేసింది.

మహాత్మా గాంధీ హత్య జరిగినపుడు ఆవేదన చెంది, బలిదానం అనే కావ్యం వ్రాసాడు. ఆ పద్యాలను పాఠశాలలో పిల్లలకు ఆయనే చదివి వినిపించాడట. సుందర రామాయణం అనే పేరుతో రామాయణం రచించాడు. అలాగే సుందర భారతం కూడా వ్రాసాడు. తిరుపతి వేంకటేశ్వర స్వామి పేరు మకుటంగా శ్రీనివాస శతకం రచించాడు. ఇవే కాక జపమాల, బుద్ధగీతి అనే పేరుతో బుద్ధ చరిత్ర కూడా రాసాడు.

రవీంద్రుని గీతాంజలిని అనువదించాడు. మూలంలోని భావాన్ని మాత్రమే తీసుకుని, భావం చెడకుండా, తెలుగు నుడికారం పోకుండా చేసిన ఆ స్వతంత్ర అనువాదం బహు ప్రశంసలు పొందింది. ఏకలవ్యుడు అనే ఖండకావ్యం, కెరటాలు అనే గ్రంథం కూడా రచించాడు. సుందర సుధా బిందువులు అనే పేరుతో భావ గీతాలు వ్రాసాడు. జానపద గీతాలు వ్రాసాడు, స్థల పురాణ రచనలు చేసాడు. ఇవే కాక అపవాదు, పేదకవి, నాస్వామి, నేటి కవిత్వము, బలిదానము, కార్వేటి నగరరాజ నీరాజనము మొదలైనవి వీరి ఇతర రచనలు. మహాత్మాగాంధీ, బిల్హణీయం, దీనబంధు అనే సినిమాలకు పాటలు కూడా వ్రాసాడు. దీనబంధు సినిమాలో నటించాడు కూడా. సుందరాచారి "మా తెలుగు తల్లికి" గీతాన్ని 1942లో దీనబంధు సినిమా కోసం రచించాడు. కానీ ఆ చిత్ర నిర్మాతకు యుగళ గీతంగా వాడడానికి నచ్చక పోవటం వల్ల ఆ సినిమాలో చేర్చలేదు. టంగుటూరి సూర్యకుమారి గ్రామఫోన్ రికార్డు కోసం ఆ పాటను మధురంగా పాడిన తరువాతనే ఆ గీతానికి గుర్తింపు లభించింది.

ఒకసారి ఢిల్లీ వెళ్ళి అక్కడ నెహ్రూను కలిసాడు. తాను రచించిన బుద్ధ చరిత్ర లోని ఒక పద్యాన్ని ఇంగ్లీషులోకి అనువదించి ఆయనకు వినిపించాడు. నెహ్రూ ముగ్ధుడై ఆయనను మెచ్చుకుని 500 రూపాయలు బహూకరించాడు.

సుందరాచారి గురించి పలువురి అభిప్రాయాలు ఇలా ఉన్నాయి...

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి ... మృదువైన పదములు, మధురమైన శైలి, మంచి కల్పన కలిగి వీరి కవిత్వము అనందము నాపాదించకలిగి ఉంది.

కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ... తెలుగు పలుకు, కవితాశక్తి, సౌకుమార్యము, ఈమూడు గుణములు మూటకట్టి వీరు పొత్తములను రచించు చున్నట్లున్నది. ఈ యుగములో వీరిదొక ప్రత్యేక వాజ్మయముగా ఏర్పాటు కాబోవు చున్నట్లున్నది. వీరిశైలి సంస్కృత సమాసముల నుండియు, మారుమూల పదముల నుండియు విడివడి సరళమైనది.గడియారం వేంకటశేష శాస్త్రి ...ఈతని శైలి మిక్కిలి సరళమైనది. భాష సుగమనమైనది. ధార సహజమైనది. పోకడలు, ఎత్తుగడలు, అలంకారములు చమత్కారములు, మున్నగు ప్రసాధనము లన్నియు సుమచిత సన్నివేశములే భావ శ్రుతిలో మేళవించినవి.

శ్రీరాయప్రోలు సుబ్బారావు... సుందరాచారి గారి సూక్తి ఎంత తేటగా సూటిగా వినబడుతుందో అంత స్ఫురితంగా సుదూరంగా ధ్వనిస్తుంది. ఇది ఈ కవి రచనలలోని అనన్య విశిష్టత.

శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ...తేటగీతుల తెలుగు తీదీపిరుచుల యూట....కొంకుల కొసరుల కాటుపడక సారతరమిది సుందరాచారి కవిత.

శంకరంబాడి సుందరాచారి గొప్ప కవి. పద్య కవిత్వం ఆయనకు ప్రీతిపాత్రమైన కవితా ప్రక్రియ. పద్యాలలోనూ తేటగీతి ఆయన ఎంతో ఇష్టపడ్డ ఛందస్సు. తేటగీతిలో ఎన్నో పద్యాలు వ్రాసాడు. "నా పేరు కూడా (శంకరంబాడి సుందరాచారి) తేటగీతిలో ఇమిడింది, అందుకనే నాకది బాగా ఇష్టం" అనేవాడు ఆయన. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గీతమైన తేటగీతులలోనే రాసిన మా తెలుగు తల్లికి.. ఆయన రచనలలో మణిపూస వంటిది. రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని రమ్యంగా వర్ణించిన నాలుగు పద్యాలు అవి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆ గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించి గౌరవించింది.

మా తెలుగు తల్లికి మల్లె పూదండ,
మా కన్న తల్లికి మంగళారతులు.
కడుపులో బంగారు కనుచూపులో కరుణ, చిరునవ్వు లో సిరులు దొరలించు మా తల్లి.
గల గలా గోదారి కదలి పోతుంటేను, బిర బిరా కృష్ణమ్మ పరుగులిడు తుంటేను, బంగారు పంటలే పండుతాయి, మురిపాల ముత్యాలు దొరలుతాయి.అమరావతీ నగర అపురూప శిల్పాలు, త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు, తిక్కయ్య కలములో తీయంద నాలు, నిత్యమై నిఖిలమై నిలచి ఉండేదాకబీ
రుద్రమ్మ భుజ శక్తి మల్లమ్మ పతి భక్తీ, తిమ్మరుసు ధీయుక్తి కృష్ణ రాయని కీర్తి, మా చెవులు రింగుమని మారు మ్రోగేదాక, నీ పాటలే పాడుతాం నీ ఆటలే ఆడుతాంబీ

జై తెలుగు తల్లీ, జై తెలుగు తల్లీ,జై తెలుగు తల్లీ.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# పన్నుల బాదుడుతో సామాన్యుల కుదేలు

అచ్చేదిన్ పేరుతో నీతిసూత్రాలు వల్లిస్తున్న మోడీ చేస్తున్న పాలన ప్రజలను బతుకడానికి అవకాశంలేకుండా చేస్తున్నది. బీజేపీ అవకాశవాద, అసమర్థ విధానాలను చూసిన తర్వాత మోడీపై ఉన్న భ్రమలు తొలగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం చేతకాని పాలనతో ప్రజలను పీల్చిపిప్పి చేసేలా జిఎస్టీ పేరుతో పన్నులు, పెట్రో సుంకాలు, నిత్యావసరధరలు పెంచుతూ పోతోంది. అసలు పాలన చేస్తున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సుంకాల రూపంలో కాకుండా సెస్‌ల రూపంలో పెట్రోరేట్లు పెరుగుతున్నాయని గుర్తించాలి. రోడ్స్ అండ్ ఇన్ఫాస్టక్చర్ డెవలప్‌మెంట్ కోసం రూ.18, వ్యవసాయ, మౌలిక వసతులు అభివృద్ధి పేరిట రూ.2.50, ప్రత్యేక అదనపు ఎక్సైజ్ డ్యూటీ పేరిట రూ.11..ఇలా ప్రతి దానికి ఒక్కో పేరు చెప్పి దేశచరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత భారీగా రూ.30పైగా సెస్‌ల పేరుతో మోడీ సర్కార్ దోపిడీ చేస్తున్నది. ఇదేనా దేశభక్తి అంటే అన్నది మోడీ వివరించాలి.

బిజెపి నాయకులు వివరించాలి. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి దాదాపు పెట్రో ధరలను రెట్టింపు చేసింది. పెట్రో ధరల పేరిట పట్టపగలు ప్రజలను దోచుకుంటున్న బీజేపీది ఏ రకమైన దేశభక్తి అన్నది చర్చించాలి. కేవలం




పెట్రో ధరలను పెంచడాన్నే అలవాటుగా మార్చుకుందంటే అతిశయోక్తి కాదు. పెట్రో ధరలు ఎందుకు పెరుగుతున్నాయని అడిగిన ప్రతీసారి అంతర్జాతీయ పరిణామాలను బూచిగా చూపుతున్నారు. తాజా ధరల పెరుగుదలకు రష్యా, ఉక్రేయిన్ సంక్షోభాన్ని సాకుగా కేంద్ర మంత్రులు చూపిస్తున్నారు. లోక్‌సభలో దీనిపై చర్చకు ప్రధాని మోడీ రావడం లేదు. నిజానికి ఇన్నేళ్ల లో ఏ సమస్య పైనా బిజెపి చిత్తశుద్ధిగా చర్చకు రాలేదు. పార్లమెంట్ అంటేనే భయపడుతోంది.ప్రభుత్వ పరిపాలన అంటే ప్రజలపై భారీగా పన్నులు వసూలు చేయడమే అన్న స్ఫూర్తితోనే నరేంద్ర మోదీ సర్కార్ పనిచేస్తున్నట్టు కనిపిస్తోంది. ప్రజలను దోపిడీ చేయడమే లక్ష్యంగా కేంద్రంలోని బీజేపీ సర్కారు పనిచేస్తుందనడంలో సందేహం లేదు. దేశంలోఉన్న వనరులను వినియోగించి సంపదను సృష్టించి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ.. సృష్టించిన సంపదను ప్రజలకు పంపిణీ చేయాల్సింది పోయి..

దేశ సంపదను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్న తీరు దారుణం కాక మరోటి కాదు. కేవలం పారిశ్రామిక వేత్తలను ఆదుకోవడం..వారు ఆస్తులు పెంచు కునేలా చేయడం తప్ప సామాన్యులు బాగుపడ్డ దాఖలాలు లేవు. ఆదానీ,అంబానీ లాంటి వారి ఆదాయాలు భారీగా పెరిగాయి. ప్రభుత్వరంగ సంస్థలను వారికి అప్పనంగా కట్టబెడుతున్నారు. బ్యాంకులకు రుణాలు ఎగవేసిన వారు హాయిగా విదేశాల్లో తలదాచుకుంటున్నారు. కొందరు దేశంలోనే తప్పించుకు తిరుగు తున్నారు. అనేకమంది రాజకీయ నేతలు బ్యాంకులకు రుణాలు ఎగవేశారు. దేశంలో పాలన ఇలాగే కొనసాగితే శ్రీలంక లాగే ప్రజలు రోడ్డెక్కాల్సిన దుస్థితి రావచ్చు. కేవలం పన్నుల పేరిట ప్రజలను పీల్చిపిప్పి చేయడమే పరిపాలనగా భావిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని గుర్తించాలి.



## అశ్రునయనాల మధ్య కొమిరెడ్డి రాములు అంత్యక్రియలు

**మెట్పల్లి, ప్రజామంటలు, ఏప్రిల్ 07:** అభిమానులు, కార్యకర్తలు, బందువులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల అశ్రునయనాల మధ్య మాజీ ఎమ్మెల్యే బీసీ నేత కొమిరెడ్డి రాములు అంత్యక్రియలు నిర్వహించారు. మెట్పల్లికి సమీపంలోని వెంకట్రావుపేట గ్రామంలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం జరిపారు. మెట్పల్లి పట్టణంలోని కొమిరెడ్డి నివాసం నుంచి కొమిరెడ్డి రాములు పార్థీవ దేహాన్ని ఉంచిన ప్రత్యేక వాహనం పట్టణంలోని జాతీయ రహదారి దారి గుండా కొత్తబస్టాండ్ ఏరియా, పాతబస్టాండ్ శాస్త్రీ చౌరస్తా మీదుగా వెంకట్రావుపేట గ్రామానికి వెళ్లి ఆయన వ్యవసాయ క్షేత్రానికి చేరుకుంది. దారిపోడవున అభిమానులు కార్యకర్తలు అశేష ప్రజానికం పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలను నిర్వహించారు. ఈ అంత్యక్రియలకు రాజ్యసభ సభ్యుడు కె కేశవరావు, ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి, కోరుట్ల



ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, తెలంగాణ ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశంగౌడ్, జగిత్యాల జడ్పి అధ్యక్షురాలు దావ వసంత, మాజీ ఎమ్మెల్యే కట్కం మృత్యుంజయం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీచైర్పర్సన్ తుల ఉమ, తుల రాజేందర్రావు, మున్సిపల్ చైర్పర్సన్ రాణవేని సుజాత –సత్యనారాయణ, వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, నర్సింగరావు, పీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్ రావు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బహుజన వర్గాల ఉనికిని గుర్తించని ఉన్నత వర్గాలు

(నిన్నటి సంచిక తరువాయి)

ఆర్ఎస్ఎస్, బిజెపి, రామజన్మ భూమి, బాబ్రీ మసీదు వివాదం, రథయాత్రలతో అధికారంలోకి వచ్చింది. సంస్కృతిని, కుల వ్యవస్థను, కుల అంతరాలను, శూద్ర, అతిశూద్ర సామాజికవర్గ సాధికారికతను, మహిళా సాధికారికతను పట్టించుకోక పోవడంవల్ల వామపక్షాలు క్రమంగా ప్రజలకు దూరమవుతూ వచ్చారు. ఆయా సామాజిక వర్గాల ప్రత్యేక ఉనికిని, వారి ఆశలను, ఆకాంక్షలను కులతత్వం అంటూ గుర్తించ నిరాకరించారు. ప్రజలను విడదీస్తేనే తమ ఆధిపత్యం నిరంతరం కొనసాగుతుందని, వర్ణాధిక్యవాదులు హిందూ మతం పేరిట వేల యేళ్ళుగా కులాలమధ్య అంతరాలు సృష్టించి ఒకరికన్నా ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ అంటూ విభజించి పాలిస్తున్నారు. వామపక్షాలు దీన్ని పరిష్కరించడానికి సైద్ధాంతిక భూమికలను ఏర్పాటు చేసుకోలేకపోయాయి. ఉద్యమించలేకపోయాయి.

అంబేద్కర్ సమస్థ రంగాలలో కొనసాగుతున్న అంతరాలను, వివక్షతలను, అణచివేతలను, ఆర్థిక దోపిడీని, సంస్కృతిలోని అవమానాలను, అసమానతలను విప్పి చెప్పాడు. పరిష్కారం చూపాడు. ఉద్యమాలు చేశాడు. బ్రాహ్మణిజంలో, హిందూ మతంలో స్త్రీలను, పనిచేసేవాళ్ళను తక్కువచేసి చూశారు. అంబేద్కర్ దాన్ని వ్యతిరేకించాడు. వారి శ్రమశక్తిని గుర్తించి సమానత్వం కోసం ఉద్యమించారు.

అభివృద్ధి, అధికారం అందుకున్నవారికి, అందుకోదలచుకున్న వారికి, అందుకోలేకపోతున్నవారికి, అందుకోవాలని కూడా తెలియనివారికి మధ్య నిరంతరం అంతరం ఉంటుంది. అందుకోవాలనుకుంటున్నవారిని ఆధిపత్యంలో ఉన్నవారు అడ్డగిస్తుంటారు. అందుకు అనేక సిద్ధాంతాలను, సంస్కృతి విలువలను రూపొందించి ప్రచారం చేస్తారు. ఈ అసమానతలను పరిష్కరించి అట్టడుగు వర్గాల దాకా అందరికి అభివృద్ధి, అధికారం, సంక్షేమం, విద్య, వైద్యం, ఉద్యోగ, ఆర్థిక సామాజిక రంగాల్లో ఎదగడానికి డా॥ బి.ఆర్. అంబేద్కర్ పలు కోణాల్లో విశ్లేషించి, పరిష్కారాలు చూపి ఉద్యమాలు చేసి, రచనలు చేసి, రాజ్యాంగంలో చేర్చారు.

### 4. శూద్రులు వృత్తి నిపుణులు, సంపద సృష్టికర్తలు

సకల సంపద సృష్టికర్తలు వ్యవసాయ సమాజంలో సాగిన పారిశ్రామిక విప్లవానికి శూద్రులు, అతిశూద్రులు మూలకర్తలు. శూద్రులు ఉత్పత్తి నైపుణ్యాలు కలిగిన కులవృత్తి గలవారు ఆర్టిజాన్స్ తమ కులవృత్తులు, ఆధునిక పరిశ్రమలతో, మార్కెట్‌తో శిథిలమవుతుంటే, వాటి



రక్షణకోసం, ఆత్మగౌరవం కోసం, కులసంఘాలను, కులవృత్తి సంఘాలను, కులవృత్తి రక్షణ డిమాండ్లను ముందుకు తీసుకొని మహాత్మా జ్యోతిబా ఫూలే కాలం నుండి ఉద్యమిస్తున్నారు. అయితే వాటికి జాతీయ, రాజకీయ దృక్పథం కొరవడినందువల్ల ఎంతో గొప్ప ఉద్యమాలు సాగినప్పటికీ, అవి జాతీయోద్యమంలో భాగంగా చరిత్ర రికార్డు చేయలేకపోయింది. ఆదివాసీ గిరిజనులు బ్రిటీష్ ఇండియా పాలకులకు వ్యతిరేకంగా 170కి పైగా తిరుగుబాటు చేశారు. ఎన్నో త్యాగాలు చేశారు. అవి జాతీయోద్యమంలో భాగంగా రికార్డయ్యాయి. బ్రాహ్మణులు, ముస్లింలు, సిక్కులు, డిప్రెస్డ్ క్లాసెస్, సంస్థానాధీశులు మొదలైనవారు చేసిన ఉద్యమాలు, డిమాండ్లు, రచనలు, జాతీయ ఉద్యమ చరిత్రలో భాగంగా, రికార్డయ్యాయి.

భూస్వామ్య వ్యవస్థలో వ్యవసాయంతోపాటు అనేక వృత్తులు, కులవృత్తులు రక్షణకోసం అనేక సంస్థలు, సంఘాలు ఏర్పాటు చేసుకున్నారు. 1870లో రైతే రాజు అనే నినాదం ప్రారంభమైంది. భారతీయ సంపద సృష్టికర్తలు శూద్రులు, అతిశూద్రులే అని బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, ఆ సంపదను ఉపయోగించుకున్న వినియోగదారులే అని వి.జె.ఆర్. నారగోని, కంచె ఐలయ్య వంటి వారు అంబేద్కరిజం వెలుగులో విశ్లేషించారు.

(ఇంకా ఉంది)



- బి ఎస్ రాములు
బీసీ కమిషన్ మాజీ చైర్మన్
8331966987

## అభివృద్ధి జరక్కుండా కాళ్లల్లో కట్టెలు

**కెసిఆర్‌ను ఎదుర్కొనే దమ్ములేకే ఈ చర్యలు**

**బిజెపి నేతల తీరుపై మండిపడ్డ స్పీకర్ పోచారం**

**నిజామాబాద్,ఏప్రిల్7(ప్రజా మంటలు):** కొత్త బిచ్చగాళ్లకు సీఎం కేసీఆర్‌ను ఎదుర్కొనే దమ్ము లేదని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం



నిజామాబాద్ జిల్లా, రుద్రూర్ మండలం, రాయకూర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంఉందని, దమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడాలని సవాల్ చేశారు. నడిచే వాళ్ళ కాళ్ళల్లో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని కొందరు కుట్ర చేస్తున్నారని, దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలన్నారు. పేపర్ లీకేజీ దుర్మార్గమైన చర్యని, దొంగే దొంగ దొంగ అంటున్నారని, ఇంకా బుద్ధి రాకపోతే ప్రజలే ఎన్నికల్లో బొంద పెడతారని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎవరికీ భయపడేది లేదని, బీజేకీకి 10 మంది ఉంటే మాకు 90 మంది ఉన్నారన్నారు. దమ్ముంటే గ్రామాల అభివృద్ధికి నిధులు తేవడంలో పోటీ పడాలన్నారు. కోట్లాది మంది ఆత్మీయుల ఆశీర్వాదం, అండ తమకు ఉన్నాయని, గతంలో రాజులు కత్తులతో యుద్ధాలు చేసేవారని, ఇప్పుడు ప్రజల ఆశీర్వాదం ఓటుతోనే యుద్ధం చేస్తున్నామని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## అత్యంత అధునాతనంగా చెన్నై కొత్త టెర్మినల్

**ప్రధాని చేతుల మీదుగా నేడు ప్రారంభం**

**చెన్నై,ఏప్రిల్7(ప్రజా మంటలు):** చెన్నై ఎయిర్ పోర్టులో కొత్త టెర్మినల్ భవన నిర్మాణం పూర్తి కావడంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఈ భవనాన్ని శనివారం ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని ట్విట్టర్ లో పంచుకున్నారు. 'మౌళిక సదుపాయాల రూపకల్పనలో ఈ భవన నిర్మాణం కీలక పాత్ర వహిస్తుంది. కనెక్టివిటీని పెంచడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరుస్తుందని అంటూ మోడీ ఈ ట్వీట్ లో పేర్కొన్నారు. 2,20,972 చదరపు మీటర్ల స్థలంలో ఈ టెర్మినల్ భవనాన్ని నిర్మించారు. ఇందుకోసం దాదాపు రూ. 1260 కోట్లను వెచ్చించారు. దీని రూపకల్పనలో కోలం వంటి దక్షిణ భారత సంప్రదాయం ఉట్టిపడే డిజైన్ ను



ఉపయోగించారు. తమిళనాడులో పెరుగుతున్న విమాన రాకపోకల నేపథ్యంలో ఇది కీలకం కానుందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రయాణికులకు హై క్వాలిటీ ఇన్ ఫ్రాస్టక్చర్ ను అందించాలనే ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనం. ఏడాదికి 35 మిలియన్ల ప్రయాణికులకు సేవలు అందించగల సామర్థ్యం దీని సొంతం. ఈ అధునాతన సదుపాయాలు విమాన ప్రయాణాలను మరింత మెరుగుపరచనుందని మంత్రిత్వ శాఖ ట్వీట్ చేసింది. పలు అధికారిక కార్యక్రమాల్లో భాగంగా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో మోడీ పర్యటిస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఏప్రిల్ 8న హైదరాబాద్ చేరుకోనున్నారు. సికింద్రాబాద్– తిరుపతి మధ్య వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

## ఘనంగా శ్రీ సంకట విమోచన హనుమాన్ ఆలయంలో కుంభాభిషేకం

**హైదరాబాద్ ఏప్రిల్ 7( ప్రజా మంటలు):** శ్రీ శృంగేరి జగద్గురు మహా సంస్థానం వారి శ్రీ సంకట విమోచన హనుమాన్ జయంతి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం కుంభాభిషేకం నిర్వహించారు. గురువారం హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పట్టణ వీధుల్లో శోభ యాత్ర నిర్వహించారు. ఉదయము మూలమూర్తికి పంచామృత అభిషేకము ,సింధూర అలంకారము ,శతఘటభిషేకం నాగవల్లి దళార్చన ,ఫల పుష్పాలంకారము, సహస్రనామార్చన, హనుమాన్ చాలీసా పారాయణం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. కాగా శుక్రవారం మూల మంత్ర జపాలు ,హోమము, మహా కుంభాభిషేకము, పూర్ణాహుతి, బలిహరణము నిర్వహించారు. శనివారం స్వామివారికి పలరసాభిషేకం నిర్వహించబడును. పంచాహ్నిక బ్రహ్మోత్సవాలు ఈనెల 9వ తేదీ వరకు కొనసాగునని ఆలయ కన్వీనర్ బి. భరత్ రెడ్డి తెలిపారు. వైదిక క్రతువులు పార్నంది. రాజేశ్వర్ శర్మ, బిజుమళ్ళ బిందు మాధవ శర్మ నేతృత్వంలో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అడ్వైజరి కమిటీ సభ్యులు , బి .కాశీ విశ్వనాథ్ ,ఆర్ .అంజనీ కుమార్ సింగ్, డి .లింగం ,కే .విశ్వేశ్వరరావు, డి. శ్రీనివాస్, ఎన్.ఎస్. రంగారావు,



సిహెచ్ .రవీందర్ రావు ,సిరిసిల్ల. రామ శర్మ, ఎం .ప్రభాకర్ రావు, టి. సత్యనారాయణ, పి.నరేందర్, ఆలయ అర్చకులు జె. కృష్ణమాచార్యులు, మేనేజర్ ఆర్. కృష్ణ, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## పెట్రో ధరలకు తోడు టోల్ టాక్స్

**ప్లాజాలు ఎత్తేస్తామన్న గడ్కరీ హామీ ఏమయ్యింది**

**దూరాన్ని బట్టి ధరలను నియంత్రిస్తామన్న హామీ ఏదీ**

**న్యూఢిల్లీ,ఏప్రిల్7(ప్రజా మంటలు):** కేంద్రప్రభుత్వం టోల్‌గేట్‌ల వద్ద ప్రజలకు ఏ మాత్రం ప్రయోజనం లేని ఫాస్ట్‌టాగ్ విధానం పేరిట అదనపు భారం మోపుతోంది. పెట్రో ధరలు పెంచుతోంది. వీటిపైన అనేక సుంకాలు ఉన్నాయి. ఇవి చాలవన్నట్టు తాజాగా టోల్ రుసుం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది ఈ నెలనుంచే అమల్లోకి వచ్చింది. టోల్‌ప్లాజాలను క్రమంగా ఎత్తేస్తామని ఓ వైపు కేంద్రమంత్రి గడ్కరీ చెబుతున్నా..అమలు కావడం లేదు. కనీసం టోల్ ఛార్జీలు తగ్గించే బదులు బాదుతూ పోతున్నారు. నిజానికి టోల్ ఛార్జీలను పెంచాల్సిన అవసరం లేదు. ఎందుకంటే జాతీయ రహదారుల నిర్మాణాన్ని లేదా అభివృద్ధి పనులను బిఓటి అంటే బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ నిర్మించు నిర్వహించు బదలాయించు పద్ధతిలో కంట్రాక్టర్లకు ఇస్తారు. కంట్రాక్టరు ముందుగా పెట్టుబడి పెట్టి, ఆ పెట్టుబడిని టోల్ ప్లాజాల ద్వారా తిరిగి వసూలు చేసుకొంటారు. కంట్రాక్టర్ ఏదైనా జాతీయ రహదారిని అభివృద్ధి చేసిన సందర్భంలో ఆ రహదారి నిర్మాణానికి చేసిన వ్యయాన్ని బట్టి టోల్ టాక్సును నిర్ణయిస్తారు. టోల్ టాక్స్ నిర్ణయించడంలో కంట్రాక్టర్ ఆ రహదారి అభివృద్ధి నిమిత్తం చేసిన వ్యయం, వ్యయంపై వడ్డీ, టోల్ గేట్‌ల నిర్వహణకు అయ్యే ఖర్చులను కలుపుకొంటారు. ఉదాహరణకి విజయవాడ–హైదరాబాద్ రహదారి అభివృద్ధికి రూ.1000కోట్లు కంట్రాక్టరు ఖర్చు చేస్తే, ఆ వెయ్యి కోట్లు తిరిగి వసూలు చేడానికి 15 సంవత్సరాల గడువు పడుతుంది. ఆ వెయ్యి కోట్లకు 15 సంవత్సరాలకు ఎంత వడ్డీ పడుతుందో ముందుగానే లెక్కించి టోల్ రుసుమును నిర్ణయిస్తారు. అందువల్ల టోల్ రుసుమును స్థిరంగా వసూలు చేయాలే కాని మార్కెట్ సూచి ప్రకారం పెంచాల్సిన అవసరం లేదు. కాని కేంద్రప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా ప్రతి ఏడాదికి టోల్ రుసుమును పెంచడం ద్వారా వాహనదారులపై అదనపు భారాన్ని మోపుతోంది. కేంద్రప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తులపై విచ్చలవిడిగా పన్నులు వేయడంతోపాటు టోల్ ప్లాజాలను ఒక ఆదాయ వనరుగా మార్చుకుంది. దేశవ్యాప్తంగా టోల్ రుసుములు పెంచిన కేంద ప్రభుత్వం కంటితుడుపుగా టోల్ ప్లాజాల సంఖ్య తగ్గిపోతుందని ప్రకటించింది. వాస్తవంలో టోల్ ప్లాజాల సంఖ్యను ఎప్పటికి తగ్గిస్తుందో తెలియదుకాని, పెంచిన టోల్ రుసుములను మాత్రం తక్షణం అమల్లోకి తీసుకువచ్చింది. కూడా కేంద్రప్రభుత్వం ప్రజలపై భారం మోపి, కార్పొరేట్ సంస్థలకు మేలు చేసింది. 2017 సంవత్సరపు లెక్కల ప్రకారం భారతదేశంలో దాదాపు 25 కోట్లకుపైగా వాహనాలు వున్నాయి. ఈ వాహన యజమానుల చేత ఫాస్ట్‌టాగ్‌లను ఏర్పాటు చేయించింది. ఫాస్ట్‌టాగ్‌లకు సంబంధించిన కంట్రాక్ట్‌లను ప్రైవేటు బ్యాంకులతోపాటు ఎయిర్‌టెల్, జియో వంటి సంస్థలకు అనుమతిం చింది. ఈ సంస్థలు ఫాస్ట్‌టాగ్ సదుపాయం కల్పించినందుకు ఒక్కొక్క వాహన యజమాని నుంచి రూ.100 వసూలు చేయడంతోపాటు, ప్రతి వాహనదారుడు కనీసం తమ ఖాతాలో కనీసం రూ.200లు డిపాజిట్‌గా ఉంచాలన్న నిబంధనను విధించాయి. ఈ ప్రకారం వాహన యజమానులు చేస్తే ఆయా బ్యాంక్‌లు, ఎయిర్‌టెల్ వంటి సంస్థలకు దాదాపు రూ.75 వేల కోట్ల మేరకు ప్రయోజనం చేకూరింది. కొన్ని సంస్థలు డిపాజిట్ రూ.500గా వసూలు




చేస్తున్న పరిస్థితిలో ఆయా సంస్థలకు ఆయాచితంగా ఎంత డబ్బు లభిస్తుందో అర్థం చేసుకోవచ్చు. నిజానికి 2004 సంవత్సరానికి ముందువరకు భారతదేశంలో టోల్ విధానం లేదు. 2004లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్వర్ణ చతుర్భుజి పేరిట జాతీయ రహదారుల విస్తరణ కార్యక్రమం చేపట్టింది. నాటి నుంచే ఈ టోల్ విధానం అమల్లోకి వచ్చింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1.4 లక్షల కి.మీ. జాతీయ రహదారులు ఉండగా, ఇందులో 24,996 కి.మీ.కు 7 రూపాయల వంతున టోల్ టాక్స్ వసూలు చేస్తున్నారు. రానున్న అయిదేళ్లలో టోల్‌టాక్స్ పరిధిలోకి 27 వేల కిలోమీటర్లను తీసుకురానున్నట్టు ఇటీవల కేంద్ర ఉపరితల రావాణా మంత్రివర్యులు గడ్కారీ స్వయంగా పార్లమెంటులో ప్రకటించారు.ప్రజలు గమనించాల్సిన మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే జాతీయ రహదారుల అభివృద్ధికి గాను కేంద్రప్రభుత్వం ఇప్పటికే పెట్రోలియం ఉత్పత్తులపై రోడ్ డెవలప్‌మెంట్ సెస్సును విధిస్తోంది. ప్రస్తుతం ప్రజలు ప్రతి లీటరు డీజిల్‌పెట్రోల్ ధరలో 7 రూపాయలను జాతీయ రహదారుల అభివృద్ధికి చెల్లిస్తున్నారు. ఈ సెస్సు ద్వారా కేంద్ర ప్రభుత్వం 2018–19 సంవత్సరంలో 17 వేల కోట్ల రూపాయలను వసూలు చేసింది. నిబంధనల ప్రకారం ఈ నిధులను రహదారులు అభివృద్ధికి వినియోగించాలి. ఇందుకు విరుద్ధంగా ఈ నిధులను ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వాల టాక్స్ విషయానికి వస్తే ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధానం అమలవుతోంది. ప్రభుత్వం పెట్రోలు,డీజిలు ధరలు తగ్గించకుండా పన్నుల మీద పన్నులు వేసింది. కాని పెట్రోలియం ధర పెరిగినప్పుడు మాత్రం రిటైల్ ధరను యథావిధిగా పెంచుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వంట గ్యాస్ ధర నాలుగు రూపాయలు, పెట్రోల్ ధర 90 పైసలు పెరిగితే బీజేపీ నేతలు ఖాళీ సిలెండర్లను, ఎడ్ల బండ్లను రోడ్లపైకి తీసుకొచ్చారు. ఇప్పుడు వారు ఆ గతాన్ని మరచి ధరలు పెంచుతున్నారు. అంతేగాక దేశవ్యాప్తంగా ఒకే పన్ను అంటూ కబుర్లు చేప్పిన నేతలు ఆర్థిక అవసరాలు అంటూ పెట్రోలియం ఉత్పత్తుల విషయానికి వచ్చేసరికి మాటమార్చారు.

## ఆందోళనలను అడ్డుకోవడం కాదు

**దమ్ముంటే సమస్యలు పరిస్కరించండి**

**మాజీమంత్రి షబ్బీర్ అలీ డిమాండ్**

**కామారెడ్డి,ఏప్రిల్7(వెలుతురు):** బిఆర్ఎస్ ఆందోళనలకు పోలీసులు రక్షణ కల్పించి, కాంగ్రెస్ చేస్తున్న ఆందోళనలను అడ్డుకోవడం దారుణమని కాంగ్రెస్ నేత,మాజీ మంత్రి షబ్బీర్‌అలీ అన్నారు. బిఆర్ఎస్ తన తప్పులను కప్పిపుచ్చుకునేందదుకు కాంగ్రెస్ చేస్తున్న ఆందోళనలను అడ్డుకుంటోందని అన్నారు. పేపర్ లీకేజీలపై కెసిఆర్ ఎందుకు మాట్లాడరని అన్నారు. కాంగ్రెస్ ఉద్యమాలకు ప్రజల్లో వస్తున్న మద్దతు చూసే అడ్డుకునేందుకు యత్నిస్తోందన్నారు. కేంద్రం పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలనను సాగిస్తున్నాయని అన్నారు. అలాగే వరిధాన్యం కొనుగోలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయం చేస్తున్నాయని మండిపడ్డారు.

ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ మధ్యలో రైతులను నిండముంచుతున్నాయని షబ్బీర్‌అలీ అన్నారు. కేసీఆర్ కుటుంబానికి రైస్ మిల్లర్లకు సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు దళారుల దగాకు గురవుతున్నారని, కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్న దళారులు, మిల్లర్లపై పీడీయాక్ట్, క్రిమినల్ కేసులు నమోదు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

## బండికి జాతీయ నేతల పరామర్శ

**పోరాటం కొనసాగించాలని హితవు**

**కరీంనగర్,ఏప్రిల్7(ప్రజా మంటలు):** జైలు నుంచి విడుదలైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎంపీ బండి సంజయ్‌కు పార్టీ జాతీయ నేతలు ఫోన్ చేసి పరామర్శించారు. కేంద్రమంత్రి అమిత్ షా,జాతీయ అధ్యక్షుడు నడ్డా, స్మృతి ఇరానీ, తరుణ్ చుగ్, సునీల్ బన్సాల్ సహా పలువురు నేతలు సంజయ్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. జరిగిన పరిణామాలు గురించి ఫోన్‌లో ఆరా తీశారు. కేంద్రం, జాతీయ నాయకత్వమంతా మీకు అండగా ఉంటుందని బండికి జాతీయ నేతలు మద్దతిచ్చారు. ప్రజా సమస్యలపై ఉధృతంగా పోరాటం చేయాలని సూచించారు. 'గో ఎహెడ్'.. హైకమాండ్ మీకు అండగా ఉంది. ప్రజా సమస్యలపై పోరాటం ఉధృతం చేయాలని హైకమాండ్ ఆదేశించింది. బీఆర్ఎస్ పార్టీ కుట్రలను ఛేదిద్దాం, ప్రజా సమస్యలపై పోరాడండి అంటూ సంజయ్‌కు అగ్రనేతలు చెప్పినట్లు సమాచారం. ఇటీవల మరణించిన బండి సంజయ్ అత్త వనజ ద్వాదశదినకర్మకు తరుణ్ చుగ్ హాజరుకానున్నారు.

కరీంనగర్ జైలు నుంచి శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో బండి విడుదల అయ్యారు. అన్నీ ఫార్మాలిటిస్ పూర్తయ్యాక బండి సంజయ్‌ను అధికారులు జైలు నుంచి విడుదల చేశారు. జైలు వద్దకు భారీ సంఖ్యలో బీజేపీ శ్రేణులు రావడంతో జైలు పరిసర ప్రాంతాల్లో పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.

## ఆల్ ఇండియా పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

**హన్మకొండ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ , తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తేదీ 10 సోమవారం రోజున వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆల్ ఇండియా పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో




నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టనున్నట్లు జిల్లా అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు తెలిపారు. పెన్షనర్ల సమస్యలను ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రికి వరంగల్ జిల్లా కలెక్టర్ ద్వారా మెమొరాండం సమర్పించ డానికి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. చాలా కాలం తర్వాత ఒక ఐక్య ఉద్యమాన్ని టిఎస్ జిఆర్ఈఐ మరియు పెన్షనర్ల జేఏసి తో కలిసి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యన్. సదానందం, ప్రధాన కార్యదర్శి వెలిశోజు రామ మనోహర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు యన్. రవీందర్, అసోసియేట్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొమ్మిరెడ్డి రాములు మృతి

### అంతిమయాత్రలో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు

**మెట్ పల్లి ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మెట్ పల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మిరెడ్డి రాములు మరణించగ వారి పార్థివ దేహానికి





పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంతిమయాత్రలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ సెక్రటరీ జనరల్ కె. కేశవరావు, కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మరియు నియోజకవర్గ నాయకులు తదితరులు ఉన్నారు.



జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం చాగల్ గ్రామంలో జనగామ జిల్లా వీవర్స్ కాలనీ భారత సొసైటీ అధ్యక్షుడు గుర్రం నాగరాజు పద్మశాలి సామాజిక వర్గం అభివృద్ధి కోసం చేస్తున్న సేవలను కొనియాడారు. పాల్గొన్న అధ్యక్షులు వైట్ల రామయ్య, ఉపాధ్యక్షులు పసునూరి గణేష్, ప్రధాన కార్యదర్శి దోమల ప్రభాకర్, కోశాధికారి గూడూరు ఉమా శంకర్.

## సైబర్ నేరాల పట్ల అవగాహన

**ఎల్కతుర్తి ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి బస్టాండ్ కూడా లేదు షాపుల యజమానులు అందరిని పిలిపించి సైబర్ నేరాల గురించి వివరించారు. ఎల్కతుర్తి పోలీస్ సెల్ ఫోన్ చార్జింగ్ పెట్టడానికి కూడా ఎన్నో రకాలుగా ఆలోచించి చార్జింగ్



పెట్టాలని సూచించారు. ఎప్పుడు, ఎక్కడనైనా ఒక కాల్ చేస్తాం మీ ఫోన్ ఇయ్యమంటే ఎవరికీ ఇవ్వకూడదని తెలియపరిచారు. ఏదైనా మోసం జరిగిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## సోలిపురం గ్రామ భూవివాదంలో వాస్తవాలు పరిశీలించి న్యాయం చేయాలి

**జనగామ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జనగామ జిల్లా సోలిపురం గ్రామంలో తాళ్ల పెల్లి పోశయ్య గౌడ్ కు కురుమ కులస్తులకు మధ్య జరుగుతున్న భూవివాదంలో వాస్తవాలను భూమి కొనుగోలు చేసిన డాక్యుమెంట్లను పరిశీలించి ఇరువర్గాలకు న్యాయం చేయాలని కురుమ సంఘం రాష్ట్ర నాయకులు ఎం.ఎల్.సి యెగ్గే మల్లేశం, కంచ రాములుని జి.ఎం.పి.ఎస్. రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, బాల్నె వెంకట మల్లయ్య కోరారు. శుక్రవారం జనగామ పట్టణంలో బాధిత రైతు తాళ్లపల్లి పోచయ్య గౌడ్ వారి భార్య తాళ్లపెల్లి కళమ్మ, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్య తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బూడిద గోపి మాట్లాడుతూ.... తాళ్లపల్లి పోచయ్య 2007 సంవత్సరంలో సోలిపూర్ గ్రామంలో గ్రామ రైతు ముద్దసాని ప్రమోదరెడ్డి వద్ద 10 ఎకరాల భూమిని, అలాగే వారి తమ్ముడైన ముద్దసాని వెంకట్ రెడ్డి వద్ద 1997 సంవత్సర 3 ఎకరాల నాలుగు గంటల భూమిని ఖరీదు చేశారని చెప్పారు. ఈ భూమిని అదే సంవత్సరంలో చేర్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెంబర్ 1943/2007 ద్వారా 10 ఎకరాలు కొనుగోలు చేసి మోటేషన్ చేసుకొని, మరో మూడు ఎకరాల భూమిని 1997 సంవత్సరంలో ప్రమోద్ రెడ్డి తమ్ముడైన వెంకటరెడ్డి వద్ద కొనుగోలు చేసిన దాన్ని సాదాబైనామా ద్వారా 2018 సంవత్సరంలో రెవెన్యూ రికార్డులు మోటివేషన్ చేసుకొని భార్యాభర్తలు ఇరువురు పట్టాదారు పాస్ పుస్తకాలు పొందారని అన్నారు. కొనుగోలు చేసిన నాటి నుండి పోచయ్య గౌడు కళమ్మ ఇరువురు భూమిపై సేద్యం చేసుకుని పశువుల కొట్టాల నిర్మించుకొని వ్యవసాయం చేసుకుంటూ వారి ఐదుగురు ఆడపిల్ల పెళ్లిళ్లు చేసి జీవనం కొనసాగిస్తున్నారని వివరించారు. ప్రమోద్ రెడ్డి, వెంకట్ రెడ్డి అన్నదమ్ముల ఇరువురి మధ్యల ఉన్న ఆస్తి తగాదాను కోర్టు కేసులను దృష్టిలో పెట్టుకొని ప్రమోద్ రెడ్డి కుట్రపూరితంగా కురుమ సామాజిక వర్గానికి చెందిన వాళ్లకు గతంలో భూమి అమ్మి నేడు ఆ భూమి పోచయ్య భూమిలో ఉన్నదని వారిని తప్పుదారు పట్టించి సోలిపురంలో భూ తగాదాలు సృష్టిస్తూ తాళ్లపల్లి పోచయ్యను ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం వ్యక్తుల సమస్యను కులాల సమస్యగా చిత్రీకరించాలని చూస్తున్నారని, వారిని పోలీసు అధికారులు గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. ఏప్రిల్ నాలుగో తారీఖున సోలిపురం గ్రామంలో భూమిపై గొడవలు జరిగి పరస్పరం భౌతిక దాడులకు దిగడం సరైనది కాదని భౌతిక దాడుల వల్ల భూ సమస్యలు పరిష్కారం కావని సూచించారు. సోలిపురంలో పరిశీలనకు వచ్చిన కురుమ సంఘం రాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ యేగ్గే మల్లేశం, రాష్ట్ర నాయకులు కంచ రాములుని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ని సమస్య పరిష్కారం కోసం ఇరువురి డాక్యుమెంట్లు పరిశీలించాలని, ఈ సమస్యను కులాల సమస్యగా కాకుండా వ్యక్తుల భూ సమస్యగా చూడాలని సోలిపురం భూ సమస్య పరిష్కారం




కోసం వివిధ కుల సంఘాలుతో నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి ఇరువురికి న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. బాధిత రైతు తాళ్లపల్లి పోచయ్య మాట్లాడుతూ కష్టపడి భూమిని కొనుగోలు చేశానని, ఎవరిని మోసం చేయలేదని, తరిగొప్పుల మండలం సోలిపురం గ్రామంలో 56 సర్వే నెంబర్లు 13 ఎకరాల నాలుగు గంటల భూమిని కొనుగోలు చేసుకున్నానని అ భూమిని నా అదీనంలోనే ఉన్నదని తెలిపారు. ప్రమోద్ రెడ్డి వెంకటరెడ్డి ఇరువురు అన్నదమ్ముల వద్ద భూమి కొనుగోలు చేసుకుని పట్టాదారు పాసుబుక్కులు పొంది వ్యవసాయం చేసుకుంటే అన్నదమ్ముల మధ్యలో ఉన్న కుటుంబ భూ తగాదాలను తమ భూమిపై రుద్ది కురుమ కులకు వారికి అమ్మిన భూమి చూపించకుండా తమ భూమిని ప్రమోద్ రెడ్డి చూయించి నాపై భౌతిక దాడులకు వారిని ఉసిగొలిపారని అన్నారు. కురుమ సంఘం పెద్దలను తప్పుదారి పట్టించి ఈ సమస్యను కులాల వారి సమస్యల చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు కుట్రలను పరిశీలించి కుట్ర దారులపై చట్టప్రకారం చర్యలు తీసుకొని భూమిపై దాడి చేసిన వారి మీద కూడా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. తాను తప్పు ఉంటే ఏ శిక్ష వేసినా సిద్ధమని, ఏ రోజు ఎక్కడికి రమ్మన్నా అక్కడికి డాక్యుమెంట్లను తీసుకొని రావడానికి సిద్ధమని విలేకరులలో తెలిపారు.

## డా. ప్రీతి కేసుకు బాధ్యత వహిస్తూ గిరిజన మంత్రి రాజీనామా చేయాలి

- న్యాయ పోరాట కమిటీ కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్

**హన్మకొండ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జాటోత్ కిషన్ నాయక్ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ%ౌా%. కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్ లో చదువుతున్న గిరిజన విద్యార్థిని మెడికో డాక్టర్ ప్రీతి చనిపోయి 40 రోజులు దాటుతున్న అసలు డాక్టర్ ప్రీతి మరణం హత్యనా? ఆత్మహత్యనా? ప్రభుత్వం నేటికీ నిగ్గు తేల్చకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందనీ దానికి బాధ్యత వహిస్తూ గిరిజనులకు న్యాయం చేయలేని గిరిజన మంత్రి తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం అందించినప్పుడు డాక్టర్ ప్రీతికి బ్లడ్ డయాలసిస్ చేసినట్లు కూడా నిమ్స్ వైద్యులు తాము విడుదల చేసిన హెల్త్ బులెటిన్ లో చెప్పడం జరిగినది కానీ టాక్స్ కాలేజీ రిపోర్టులో మత్తు పదార్థాలు లేవని రావడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ముఖ్యంగా ర్యాగింగ్ నిరోధించడంలో వైఫల్యం చెందిన కెఎంసి హెచ్ ఓ డి మరియు ప్రిన్సిపాల్ మరియు ఎంజీఎం సూపరింటెంట్ ను ఎందుకు సస్పెండ్ చేయలేదు, ప్రభుత్వం స్పష్టం చేయాలి. డాక్టర్ పిపి కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వము ఆ కుటుంబాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో కూడా ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. కేవలం గిరిజనురాలు అయినందున మాత్రమే గిరిజన వర్గం నుండి ఎమ్మెల్సీ అవకాశం పొంది గిరిజన కోటలో గిరిజన మంత్రిగా అధికారం చెలాయిస్తున్న సత్యవతి రాథోడ్ ఈ సంఘటనను ఏ మాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం కనుక గిరిజన విద్యార్థిని మరణం పై ఎలాంటి న్యాయం చేయలేని గిరిజన మంత్రి తక్షణమే తన పదవికి రాజీనామా చేసి బయటికి రావాలని ఆ కుటుంబం తరఫున ప్రభుత్వం పై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ న్యాయ పోరాట కమిటీ కన్వీనర్, ఎల్.హెచ్.పి.ఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ కిషన్ నాయక్, ఎంఆర్పిఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంద కుమార్ మాదిగ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోరిక ఈశ్వర్ సింగ్ నాయక్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బాదావత్ రాజు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ వీరన్న, టి యు ఎఫ్ కార్యదర్శి




రమాదేవి, ట్రైబల్ డాక్టర్స్ ఫోరం ప్రతినిధి రతన్ సింగ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ అధికార ప్రతినిధి పోరిక ఉదయ్ సింగ్ నాయక్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ సునీల్ నాయక్, జిల్లా అధ్యక్షులు అజ్మీర వెంకట్, ఎంఆర్పిఎస్ కో కన్వీనర్ బిక్షపతి మాదిగ, శ్రీనివాస్ మాదిగ, గురుమిళ్ళ రాజు, బుఖ్య శ్రావణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. పాలకుర్తి నియోజక వర్గం గిర్నితండ కు చెందిన డాక్టర్ ప్రీతి కుటుంబానికి న్యాయం చేయలేని స్థానిక ఎం.ఎల్.ఏ. ఎర్రబెల్లి ని నియోజక వర్గ ప్రజలు అడ్డుకోవాలి.

## అక్రమంగా భూములు లాక్కుంటే ఊరుకోం

**తరిగొప్పుల ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** సోలిపురం గ్రామానికి పెద్ద ఎత్తున కురుమ సంఘం నాయకులు సోలిపురం గ్రామానికి చేరుకొని దాడిలో గాయపడిన వారిని పరామర్శించిన కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యమ మల్లేశం అనంతరం జనగామ జిల్లా అధ్యక్షులు కంచ రాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఎగ్గే మల్లేశం కురుమ రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం కురుమ మాట్లాడుతూ దాడిలో గాయపడిన బాధితులకు అండగా ఉంటామని



చట్టపరంగా దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను కోరారు అమాయకులైన కురుమ కులస్తులపై దాడికి పాల్పడితే సహించబోమని అన్యాయంగా కురుమల జోలికి వస్తే రాష్ట్రం ఊరుకోబోమని శాంతికి నీతి నిజాయితీకి మారు పేరుగా ఉన్న కురుమ కులస్థుల జోలికి రావొద్దని ఇట్టి భూ సమస్యను సీఎం కేసిఆర్ మరియు కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి భూ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. జరిగిన దాడి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిసిపి ని కలిసి తక్షణమే వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సెవెల్లీ సంపత్, అల్ ఇండియా షెపర్డ్ తెలంగాణ అధ్యక్షులు బూరుగడ్డ నగేష్, కురుమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు తుముకుంట అరుణ్ కుమార్, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు అలేటి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు చిన్నం నర్సింహులు, కార్యదర్శి బండ బిక్షపతి, జిల్లా ప్రచార కార్యదర్శి జాయ మల్లేశ్, జిల్లా నాయకులు అలెటి సిద్దిరాములు, పట్టణ అధ్యక్షులు బాల్దే మల్లేశ్, కార్యదర్శి జూకంటి శ్రీశైలం, కౌన్సిలర్లు కర్రే శ్రీను, కురుమ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

## పోడుపట్టా ఇచ్చిన భూమికి పూర్తి స్థాయి హక్కుల కోసం పోరాడి

### "ఆగిపోయిన ఓ గిరిజన రైతు గుండె"

**మల్హర్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం లోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన బుఖ్య రాజునాయక్ నాయక్ (35) కు వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎడ్లపల్లి శివారులోని ఐదు ఎకరాల అడవి భూమికి సంబంధించిన హక్కు పత్రాలు అందించారు. హక్కు పత్రాలు లోకేషన్



మ్యాప్ ఆధారంగా ఎడ్లపల్లి బొగ్గుల శివారులోని భూమి వద్దకు వెళుతుండేవాడు. వెళ్తున్న ప్రతిసారి భూమి లేదంటూ ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులు పెట్టేవారు. ఐదేళ్ల క్రితం లొకేషన్ వద్దకు వెళ్లిన రాజు నాయక్ కు అప్పటి ఫారెస్ట్ అధికారులు అడ్డు చెప్పడంతో పురుగుల మందు కూడా తాగాడు. ఫారెస్ట్ అధికారులే సొంత ఖర్చులు భరించి చికిత్స కూడా చేయించారు ఆ రైతు మూడు రోజుల క్రితం న్యాయం చేయాలని రాజధాని ఢిల్లీలోని ఎస్టీ కమిషన్ కు వెళ్లినట్లు తెలిపారు. రైతు మృతికి అడవి శాఖ అధికారులు కారణమంటూ కుటుంబ సభ్యులు గిరిజనులు ఆరోపిస్తున్నారు. అటవీశాఖ అధికారుల వేధింపులకు మనో వేదనకు గురై గుండెపోటు వచ్చి మృతి చెందాడని అతని భార్య ఆరోపించింది.

## నేషనల్ అట్రాసిటీ ప్రివెన్షన్ ఫోర్స్ జిల్లా కమిటీ అధ్యక్షులుగా కాయితి శంకర్

**జగిత్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** నేషనల్ అట్రాసిటీ ప్రివెన్సీవ్ ఫోర్స్ జగిత్యాల జిల్లా ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్సారెస్పీ గెస్ట్ హౌస్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుమాల గంగాధర్, ఉపాధ్యక్షుడు మార్వాడి సుదర్శన్‌ల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా కాయితి శంకర్, ప్రధాన కార్యదర్శిగా గుజ్జరి ప్రకాష్, ఉపాధ్యక్షులుగా వేల్పుల ప్రమోద్ కుమార్, మల్యాల సతీష్ కుమార్,మ్యాదరి శ్రీహరి, లీగల్ అడ్వైజర్ గా నకుమల్ల లక్ష్మీనారాయణ, మల్లేపల్లి రాజేష్, సంయుక్త కార్యదర్శిగా చింత కుంట గంగాధర్,కుశనపెల్లి ప్రేమ్ సాగర్, మీడియా ఇంచార్జిగా బొబ్బిలి గోపి, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడుగా చెట్ పల్లి



నరేంధర్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడుగా వుయ్యాల శోభన్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నర్సాపురం రవీందర్, బుడ్డ గంగాధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన కాయితి శంకర్ మాట్లాడుతూ సమాజంలో ఎస్సీ ఎస్టీ లపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పనిచేస్తానని తెలిపారు తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుంపల గంగాధర్ కు కాయితి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మేదరి జిల్లా చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులుగా వేముల సంతోష్

**జగిత్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** మేదరి జిల్లా చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులుగా వేముల సంతోష్ ను నియమించడం జరిగింది. ఈ నియామకం శు



క్రవారం నుండే అమలులోకి వస్తుంది అని అన్నారు జిల్లా అధ్యక్షులు ఇందూరి గంగాధర్. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గైని లచ్చన్న, ప్రధాన కార్యదర్శి శేర్ల రాజేశం, ఉపాధ్యక్షులు పిల్లి కిషన్, యువజన జిల్లా అధ్యక్షుడు కనికరపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వేముల రమేష్, మేదరి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్కతుర్తి లో జరిగిన గుడ్ ఫ్రై డే వేడుకల్లో పాల్గొన్న ఫాథర్ నవీన్ , ఎంపిటిసి బొంకూరి రజిత, సిస్టర్లు వినీత, లేస్సీ, దివ్యా మేరియా, అర్చన, శివకుమార్, జాన్, సర్పంచ్ రమా ప్రసాద్, విఆర్ఏ బొంకూరి రవి ఏసు ప్రభువు వేషధారణలో ఆనంద్

## జనగామ ఎస్.ఐ. శ్రీనివాస్ అంత్యక్రియలు

### గోదావరిఖనికి వెళ్ళిన జనగామ నాయకులు

**జనగామ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** గత పది సంవత్సరాలుగా జనగామలో పోలీసు విధులు నిర్వర్తించిన జనగామ ఎస్ఐ కాసర్ల శ్రీనివాస్ ఆయన సతీమణి స్వరూప శ్రీనివాస్ ఆకస్మికంగా మరణించారు. స్వస్థలమైన గోదావరిఖనిలో



వారి అంత్యక్రియల్లో పాల్గొని తల్లిదండ్రులు కోల్పోయిన వారి కుమారులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి మనోధైర్యాన్ని కల్పించిన జనగామ పట్టణ స్థానిక నాయకులు గాదెపాక రామచంద్ర, మేడ శ్రీనివాస్, మల్లిగారి రాజు, జక్కుల వేణుమాధవ్, తిప్పారపు విజయ్, తోకల శ్రీనివాస్.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా జరపాలి

**మల్లాపూర్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** ప్రపంచ మేధావి, మానవహక్కుల ప్రధాత, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క జయంతి ఉత్సవాలను జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అధికారికంగా జరిపించాలి. ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో విగ్రహాలకు రంగులు వేయించి జయంతి కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్ తెలిపారు. మరియు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 125 అడుగుల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడి ఒడ్డున ఏర్పాటు చేసి ఈ సంవత్సరం 132వ డా. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆవిష్కరణ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు.



## ముత్యంపేట్ గ్రామంలో ఉచిత మంచి నీటి సరఫరా

**మల్లాపూర్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట్ గ్రామంలో రాష్ట్ర యువ నాయకులు కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో



గ్రామంలో ఉచిత మంచినీటి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో మంచినీటి ఎద్దడి నివారణ గురించి ముందుకు వచ్చిన మండల నాయకుడు గంగ నరసయ్యను అభినందించారు అలాగే ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేసినందుకు ఆయనకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి

### అతని కుటుంబాన్ని ఆదుకుంటాం అన్న ఎమ్మెల్యే వొడితల

**చిగురుమామిడి ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన యువకుడు శనిగరం ఆంజనేయులు (37) హుస్నాబాద్ లో శుక్రవారం క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ప్రభుత్వ



ఆసుపత్రికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. అతని మృతదేహం పై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అతడు మరణించడం పట్ల ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆంజనేయులు మృతి చాలా బాధాకరమని అతని కుటుంబానికి తీరని లోటు వారి కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వారి వెంట సింగిల్విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు కర్ర రవీందర్, రామోజీ కృష్ణమాచారి తదితరులు ఉన్నారు.

## టెన్త్ పేపర్ లీకేజిపై భగ్గుమన్న రాష్ట్ర మహిళా కాంగ్రెస్

- సీఎం, విద్యాశాఖ మంత్రి దిష్టి బొమ్మలు దహనం

**జగిత్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి ప్రశ్న పత్రాలను లీకేజి చేస్తూ విద్యార్థులు, నిరుద్యోగ యువత జీవితలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని కరీంనగర్, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ లు కర్ర సత్య ప్రసన్న వెంకట్రామి రెడ్డి, తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి లు అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్నా పోటీ పరీక్షల నేపథ్యంలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరుగుతున్న పేపర్ లీకేజి ల ఘటన, మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణ పై రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు మార్గదర్శనం చేశారు. అనంతరం రాష్ట్ర మహిళా విభాగం పక్షాన గాంధీ భవన్ ఎదుట టెన్త్ పేపర్ లేకేజీ, ఇతర పోటీ పరీక్షల లీకేజి లను నిరసిస్తూ సీఎం కేసీఆర్, విద్యాశాఖ మంత్రి సభిత ఇంద్రారెడ్డి ల దిష్టి బొమ్మలను దహనం చేయగా కరీంనగర్, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి విద్యార్థుల, నిరుద్యోగుల ఉసురు తగులుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యం



విడనాడి పారదర్శకత విధానంతో పరీక్షల నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్‌లతో స్టూడెంట్స్ ప్రతిభకు పదును

- కార్పొరేటర్ హేమలత

**సికింద్రాబాద్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** సైన్స్ ఫేర్ లాంటి శాస్త్ర, సాంకేతిక అంశాలతో ముడిపడి ఉన్న ఎగ్జిబిషన్ లతో చిన్నారుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభ వెలుగు చూస్తుందని కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి అన్నారు. శుక్రవారం బన్సీలాల్ పేట్ న్యూ బోయగూడా లోని శ్రీ శారదా దేవి శిశువిహార్ హైస్కూల్ లో నిర్వహించిన సైన్స్ఫేర్ ఎగ్జిబిషన్ కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై, సైన్స్ ఫేర్ ను ప్రారంభించారు. స్కూల్ లోని ఎల్.కే.జి నుండి 9వ తరగతి చదువుతున్న స్టూడెంట్స్ ఉత్సాహంగా సైన్స్ఫేర్ లో పాల్గొన్నారు. విద్యార్థులు తమ స్వంత ఐడియాలతో వివిధ రకాల న్యూ టెక్నాలజీతో రూపొందించి, ప్రదర్శనలో ఉంచిన ప్రాజెక్టుల గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వారు చేసిన ప్రాజెక్టులను స్కూల్ టీచర్లు కార్పొరేటర్ తో పాటు వారి తల్లిదండ్రులకు వివరించారు. కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ.... కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా చక్కటి బోధన చేస్తూ, పేద, మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తున్న శ్రీ శారదా దేవి శిశు విహార్ హైస్కూల్ నిర్వాహకులు అభినందనీయలన్నారు. రెండు రోజులు జరిగే ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ సోమ సుందరం, డైరెక్టర్ భువనేశ్వరి చేతుల




మీదుగా షీల్డ్ లను సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో శ్రీ శారదా దేవి శిశు విహార్ ఉపాధ్యాయురాలు అరుణ, ఫర్హానా, గాయత్రి, తులసి, తస్లీన్, నాజియా బేగం, రాజేశ్వరి, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలి

**జగిత్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన జరిగిన బి.సి. ముఖ్య నాయకుల సమావేశంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే వారి సతీమణి సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటు చేయాలని బి.సి. సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ సంధర్భంగా జగిత్యాల జిల్లా బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ.... జగిత్యాలను జిల్లాగా ప్రకటించి 7 ఏళ్ళు గడుస్తున్నా ఇంతవరకు విగ్రహాల ఏర్పాటుకు నోచుకోలేదని, గతంలో జిల్లా ఇంఛార్జి మంత్రి కొప్పుల ఈశ్వర్ విగ్రహాల ఏర్పాటుకు హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి వారి విగ్రహాలు ఏర్పాటును కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు చేయాలని జగిత్యాల బి.సి. సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. ప్రతి సంవత్సరం మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే జయంతి, వర్ధంతి ఉత్సవాలు జరిగినప్పుడు మాత్రమే నామమాత్రంగా నిధులు కేటాయించి, కమిటీలు ఏర్పాటు చేసి, ఉత్సవాలు మమ అనిపిస్తున్నారు కానీ జగిత్యాల జిల్లా కేంద్రంలో మాత్రం పూలే దంపతుల శాశ్వత విగ్రహాలు ఏర్పాటు చేయడం లేదని వారు వాపోయారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ లకు ఈ విషయంపై ప్రతి సంవత్సరం వినతి పత్రం సమర్పించినా ఇప్పటివరకు కనీసం స్పందించలేదని, ఏళ్ళు గడుస్తున్నా ఏ ఒక్కరూ కూడా పట్టించుకోవడంలేదని అన్నారు. కావున ఇప్పటికయినా ప్రభుత్వం ఆ మహనీయుల విగ్రహాలు జగిత్యాల కేంద్రంలో ఏర్పాటు చేయాలని జగిత్యాల జిల్లా బి.సి సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు అలిశెట్టి ఈశ్వరయ్య, చింతల గంగాధర్, బి.సి. సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సీపతి రమేష్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్ బి.సి. యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో చెత్త ప్రభుత్వం నడుస్తోంది

- శింగనమలలో కొనసాగిన లోకేశ్ పాదయాత్ర

**అనంతపురం,ఏప్రిల్7(ప్రజామంటలు):** రాష్ట్రంలో చెత్త ప్రభుత్వం అధికారంలో ఉందని వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. చెత్తపైనా పన్ను వేస్తున్న చెత్త ప్రభుత్వం అని మండిపడ్డారు. లక్షల కోట్ల అప్పులు చేసినా.. ఆ నిధులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. ఏపీలో డ్రగ్ , ల్యాండ్ మాఫియాలు పెరిగిపోయాయని ఆయన మండిపడ్డారు. జనంపై వైసీపీ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపించిన బాలకృష్ణ.. రాష్ట్ర ప్రభుత్వానిది సైకో మనస్థత్వం గా ఉందని వ్యాఖ్యానించారు. తాను సైకాలజీ చదవకపోయినా.. తనకు మించిన సైక్రియాట్రిస్ట్ లేరన్నారు. వైసీపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలు నాశనం అయ్యాయని బాలకృష్ణ ఆరోపించారు. పెద్దసంఖ్యలో సలహాదారులను పెట్టుకున్నా.. వాళ్ల సలహాలను వినే పరిస్థితిలో సీఎం జగన్ లేరన్నారు. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం పరిధిలో నారా లోకేష్ యువగళం పాదయాత్రలో బాలయ్య పాల్గొన్నారు. టీడీపీ నేతలతోపాటు పాదయాత్రలో కలిసి నడిచారు. లోకేష్ యువగళంలో స్పెషల్ ఎట్రాక్షన్‌గా బాలకృష్ణ మారారు. మామ అల్లుడు ఇద్దరూ కలిసి ప్రభుత్వంపై విమర్శలు సంధించారు. అయితే అది మాటల్లో కాకుండా ప్లకార్డుల రూపంలో ప్రదర్శించారు. పాదయాత్రకు తరలివచ్చిన విద్యార్థులతో కలిసి లోకేష్, బాలకృష్ణలు.. ప్లకార్డులు చేతబట్టారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడ్డా ..లింక్ ఆంధ్రప్రదేశ్‌లో ఉంటుంది.. ప్రతీ గంజాయి కేసులో వైసీపీ నేత లింకు దొరుకుతుందన్న ప్లకార్డుల్ని ప్రదర్శించారు. అనంతరం అల్లుడితో కలిసి మామ పాదయాత్ర కొనసాగించారు. గంజాయి వద్దు బ్రో అంటూ రాసి ఉన్న క్యాప్, టీ షర్టులను లోకేశ్, బాలకృష్ణ పాదయాత్రలో ధరించి యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి అంటూ మెసేజ్ ఇస్తున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ..గంజాయి ఏపీకి కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. గత 63 రోజులుగా డ్రగ్స్ సంస్కృతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నా. సీఎం జగన్ పాలనలో ఏపీ గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారింది. ఆఖరికి తిరుమలని కూడా వైసీపీ గంజాయి మాఫియా వదలడం లేదు. చివరకు తిరుమలలో కూడా గంజాయి అమ్ముతున్నారు అంటే ఎంత దారుణమైన పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చు. గంజాయి వలన యువత భవిష్యత్తు నాశనం అవుతుంది. తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. టీడీపీ హయాంలో రూ. 40వేల కోట్లు విలువ చేసే గంజాయిని తగలబెడితే ఇప్పుడు ఏకంగా వైసీపీ నాయకులు గంజాయి పంట వేస్తున్నారు. పాదయాత్రలో ఉండగా చంద్రగిరిలో ఒక తల్లి వచ్చి తన కుమార్తె గంజాయికి బానిస అయ్యిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఆ తల్లి చెప్పిన మాటలు నన్ను కలచివేశాయి. అందుకే గంజాయికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చెయ్యాలని నిర్ణయం తీసుకున్నాం. టీడీపీ హయాంలో పెట్టిన డీఎడిక్షన్ సెంటర్లు కూడా వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. యువత అంతా డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలి అని పిలుపు ఇస్తున్నా.. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే వైసీపీ గంజాయి మాఫియాపై చర్యలు తీసుకుంటాం. గంజాయి వద్దు బ్రో.. యువత గంజాయికి దూరంగా ఉండాలి అంటూ లోకేష్ పిలుపునిచ్చారు. అంతకుముందు హిందూపురం నుంచి భారీ కాన్వాయ్‌తో గార్లదిన్నె మండలం మర్తాడు శివారు క్యాంప్ సైట్‌కు బాలకృష్ణ చేరుకున్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. దీనికి ముందు బాలయ్య మీడియాతో మాట్లాడుతూ.. మీకోసం.. మీ నాయకుడిని మీరే ఎన్నుకోవాలన్నారు. అసలు ముఖ్యమంత్రికి మెగా బైట్‌కు గిగాబైట్‌కు తేడా తెలుసా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై టీడీపీయే కాదు. ప్రతి ఒక్కరూ



విజృంభించాలన్నారు. ఇప్పటికైనా ప్రజలు జాగ్రత్తపడి కళ్లు తెరవాలని బాలయ్య పేర్కొన్నారు. ఓటే మీకు ఆయుధం. అదే మీకు రక్షణ. రాష్ట్రంలో రాజధాని ఎక్కడుంది? బాదుడే బాదుడు.. ఇదేం ఖర్మ? వంటివి చూస్తున్నాం. పోలవరం ప్రాజెక్టు గురించి చెప్పారు. ఒక సంవత్సరంలో పోలవరం పూర్తి చేస్తామన్నారు. ఇప్పటి వరకూ పోలవరం ఊసే ఎత్తలేదు. రూ.8 లక్షల కోట్ల అప్పులు ఎవడబ్బ సొమ్ము? సరే చేశారు. దానితో ఏదైనా అభివృద్ధి జరిగిందా? అంతా శూన్యం. పెన్షన్లు పెండింగ్.. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితుల్లో ఉన్నారు. గంజాయిలో నంబర్ 1 స్థానంలో ఉన్నాం. ఇక రేట్ల విషయానికి వస్తే.. విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ, పెట్రోల్, డీజిల్, ఇంటి పన్నులు, ఆఖరికి చెత్త మీద కూడా పన్నువేసే పరిస్థితుల్లో మన రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోంది. ఏ నియోజకవర్గంలో చూసిన వైసీపీ ఎమ్మెల్యేలు శాండ్ మాఫియా, ల్యాండ్ మాఫియా పేరిట ఇష్టం వచ్చినట్టు దోచుకుంటు న్నారు. అలాగే ఎవరైనా ప్రశ్నిస్తే వారి మీద కేసులు వేయడం, బెదిరించడం, హత్యా రాజకీయం చేస్తున్నారు.

## వరల్డ్ హెల్త్ డే సందర్భంగా హెల్త్ అవేర్నెస్ సదస్సు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 07 ( ప్రజామంటలు):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బన్సీలాల్ పేట డివిజన్ లోని సీసీ నగర్ కమ్యూనిటీ హాల్ లో శుక్రవారం గాంధీ ఆసుపత్రి బీటీబీ ఎన్.జీ.వో. సంస్థ సంయుక్త



ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సీసీ నగర్ బస్తీ వాసులకు ఆరోగ్య పరిరక్షణ, ముందు జాగ్రత్తలు, ఆరోగ్య సూత్రాలు, మెళుకవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి సిబ్బంది, బీ.టీ.బీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి తులసీ, సిబ్బంది పాల్గొన్నారు.

## కుట్టి వెల్లోడీ దవాఖానలో వరల్డ్ హెల్త్ డే

**సికింద్రాబాద్ ఏప్రిల్ 07 ( ప్రజామంటలు):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్ మండిలోని కుట్టి వెల్లోడీ ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.




ఆసుపత్రికి వచ్చిన పేషంట్లు, వారి సహాయకులకు ఈ సందర్భంగా ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్య సూత్రాలు, పౌష్టికాహారం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పలు నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ఎన్.టీ.ఈ.పీ. సిబ్బంది మహ్మద్ జలాల్, రాము, పీ.హెచ్.ఎన్ విజయరాణి, బీ.టీ.బీ ప్రాజెక్ట్ ప్రతినిధి తులసీ పాల్గొన్నారు.

## జగిత్యాల టౌన్-1 పరిధిలో విద్యుత్ అంతరాయం

జగిత్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు): తేదీ: 08.04.23 శనివారం మ. 2:00 గం. నుండి సా 5:00 గం.ల వరకు 33/11 కెవి జగిత్యాల విద్యుత్ సబ్ స్టేషన్ మెయింటనెన్స్ దృష్యా పట్టణంలో గల జగిత్యాల టౌన్-1 సెక్షన్ పరధిలో రాంబజార్, పురాణిపేట, అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్, కృష్ణా నగర్, అరవింద నగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాకా సంధి, సాయిరాంనగర్, గోవింద్ పల్లి, శ్రీరాంనగర్, వెంకటాద్రి నగర్ లలో కరెంట్ సప్లై నిలిపి వేయబడును. కావున వినియోగదారులు దయచేసి సహకరించగలరని కె. అశోక్ ఏఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం

**జగిత్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా లోని బీసీ గురుకులాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు బీసీ స్టడీ సర్కిల్



ఏర్పాటుకు కృషి చేయవలసిందిగా, "జాతీయ బీసీ సంక్షేమ సంఘం" తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు "డాక్టర్ తోడేటి శ్రీకాంత్ గౌడ్", రాష్ట్ర కార్యదర్శి గాజుల నాగరాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరుగంటి భార్గవ్ రామ్, జిల్లా కార్యదర్శి రాజయ్య మరియు ఇతర బీసీ నేతలు, జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.

## జీతాలు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం

### అమరావతి జేఏసీ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు

**అమరావతి,ఏప్రిల్7(ప్రజామంటలు):** ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని దుస్థితి రాష్ట్రంలో తప్ప మరెక్కడా లేదని ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. జీతాలు సకాలంలో అందక ఉద్యోగులు, వారి కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నాయని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డితో ఏపీ ఐకాస అమరావతి నేతలు సమావేశమయ్యారు. ఉద్యోగుల ఉద్యమ కార్యాచరణ లేఖను ఆయనకు అందజేశారు. అనంతరం నేతలు బొప్పరాజు మీడియాతో మాట్లాడారు. ఉద్యోగ సంఘాల పోరాట కార్యాచరణపై సీఎస్‌కు నోటీసిచ్చాం. న్యాయబద్ధంగా రావాల్సిన జీతభత్యాలు ఇవ్వట్లేదు. మేం దాచుకున్న డబ్బుకూ ప్రభుత్వం లెక్కలు చెప్పడం లేదు. జీతాలు రాక ప్రభుత్వ ఉద్యోగులు కష్టాలు పడుతున్నారు. బ్యాంకులకు ఈఎంఐలు చెల్లించలేక వడ్డీలు కట్టాల్సిన దుస్థితి నెలకొంది. కొంతమంది ఉద్యోగులు లోన్ యాప్‌ల ద్వారా డబ్బులు తీసుకొని తిరిగి చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి.డీఏలు, పీఆర్సీ బకాయిలు ఎప్పుడు ఇస్తారో చెప్పకపోవడం దారుణం. ఇవన్నీ పరిష్కరించకపోవడం వల్లే ఉద్యమానికి దిగాం. ఒకటో తేదీన జీతాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. తెలంగాణలో ఒక్క డీఏ కూడా పెండింగ్‌లో లేదు. గతంలో జీతం పెరిగితే సంతోషించేవాళ్లం.. ఇప్పుడు జీతం పడితే సంతోషించాల్సి వస్తోంది. పోరాటంలో కలిసి రావాలని ఏపీ ఎన్జీవో ఐకాసను కోరాం.



# రివెంజ్ కథతో రవితేజ రావణాసురుడు

రవితేజ 'రావణాసుర'విడుదల అయింది. టైటిల్ కొంచెం నెగటివ్ గా ఉండటం తో ఇందులో రవితేజ నెగటివ్ షేడ్ తో చేస్తున్నాడని అనుకున్నారు. అందుకని ఈ సినిమాపై కొంచెం ఆసక్తి రేగింది. క్రిమినల్ లాయర్ కనక మహాలక్ష్మి (ఫరియా అబ్దుల్లా) దగ్గర రవీంద్ర (రవితేజ) జూనియర్ గా పని చేస్తుంటాడు. హారిక (మేఘ ఆకాష్) అనే అమ్మాయి కనక మహాలక్ష్మి దగ్గరికి వచ్చి తన తండ్రి కేసు టేకప్ చెయ్యమని అడిగితే, ఆమె చెయ్యను అని చెప్తుంది. అప్పుడు రవీంద్ర కలుగజేసుకొని హారికతో నేను ఒప్పిస్తా అని చెప్పి కనకమహాలక్ష్మి ఈ కేసు టేకప్ చేసేటట్టు చేస్తాడు. ఇంతకీ ఆ కేసు ఏంటంటే తన తండ్రి (సంపత్ రాజ్) మర్డర్ చేసినట్టుగా వీడియోలు, సాక్ష్యాలు అన్నీ పక్కాగా వున్నాయి, కానీ తన తండ్రి నిర్దోషి ఆ హత్య చెయ్యలేదు అని చెప్తుంది హారిక. ఆమె ఓ పెద్ద ఫార్మా కంపెనీకి సీఈవో. అలాంటివే ఇంకొన్ని హత్యలు నగరంలో జరుగుతాయి, అందులో సిటీ కమిషనర్ (మురళి శర్మ) కూడా హత్యకు గురి అవుతాడు. హారిక కూడా హత్యకి గురికాబడుతుంది. రెండు నెలల్లో పదవీ విరమణ చేయబోతున్న హనుమంత రావు (జయరాం) ఈ హత్యలు ఎవరు చేస్తున్నారో దీని వెనక ఎవరున్నారో కనుక్కోమని ఈ కేసు అతనికి ఇస్తారు. ఇంతకీ ఈ హత్యలన్నీ ఎవరు చేశారు, ఎందుకు చేశారు, వీళ్ళనే హత్య చెయ్యడానికి ఎందుకు పూనుకున్నాడు అన్నదే సినిమా కథ. దర్శకుడు సుధీర్ వర్మ రవితేజ తో 'రావణాసుర' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఏ సినిమా అయినా, థ్రిల్లర్, సస్పెన్స్, హారర్, కామెడీ ఏదైనా కూడా ప్రేక్షకుడికి కనెక్ట్ కావాలి. కొన్నిసార్లు లాజిక్ లేకపోయినా, అది నమ్మేట్టు తీయగలగాలి, ప్రేక్షకుడికి ఆసక్తిని పెంచాలి. ఈ రెండింటిలోనూ సుధీర్ వర్మ ఫెయిల్ అయ్యాడనే చెప్పాలి. ఒకసారి ఈ హత్యలు ఎవరు చేశారో తెలిసాక ప్రేక్షకుడికి సినిమా మీద ఆసక్తి పోయేలా చేసాడు దర్శకుడు. ఎందుకంటే ఈ కేసును పరిశోధిస్తున్న అధికారికి తెలుసు హత్యలు ఎవరు చేస్తున్నారు, ఎలా చేస్తున్నారు కానీ అతను ఏమీ చెయ్యలేని పరిస్థితి. అదీ కాకుండా ముందు సన్నివేశం ఏమి జరుగుతుందో ప్రేక్షకుల ఇట్టే చెప్పేయగలరు. చివరికి ఇది ఒక రివెంజ్ డ్రామా అని తెలుస్తుంది. అదీ కాకుండా ఇలాంటివి ఎన్ని సినిమాలు రాలేదు ఇంతకుముందు అనిపిస్తుంది. ఇందులో అంత గొప్ప కథా లేదు, సినిమా కూడా ఆసక్తికరంగా లేదు. ఇక నటీనటుల విషయానికి వస్తే, సినిమా అంతా రవితేజ కనపడతాడు. మొదట్లో కామెడీ సన్నివేశాల్లో తనదైన పంచ్ డైలాగ్స్ బాగున్నాయి, కానీ అతని నటన మాత్రం మామూలే. ఇలాంటివి అతను ఎన్నో చేసాడు. అలాగే పాటల్లో కూడా బాగా డాన్స్ చేసి చూపించాడు. 'హైపర్' ఆది 'జబర్దస్త్' లో చేసినట్టుగా ఇక్కడ కూడా అతన్ని ఉపయోగించుకున్నారు అంతే. ఫరియా అబ్దుల్లా రెండు మూడు సన్నివేశాల్లో ఎక్కువ కనపడుతుంది. అంతే. ఎవరికీ ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వలేదు. మేఘా ఆకాష్ పరవాలేదు. అను ఇమ్మానుయేల్ రెండు సీన్స్ లో కనపడుతుంది. దక్ష కూడా అంతే. సుశాంత్ ని పరిచయం చేసినప్పుడు బాగా చేశారు, కానీ ఆ తరువాత మామూలే. పూజితా పొన్నాడ కూడా పోలీస్ పాత్రలో కనపడుతుంది. అన్నట్టు శ్రీరామ్ కూడా వున్నాడు ఇందులో. చాలామంది ఒకటి రెండు సన్నివేశాలే. రావు రమేష్ పాత్ర నిడివి పెద్దగా ఉంటే బాగుండేది, కానీ అలాంటి బాగా చెయ్యగలిగే నటుడిని కూడా రెండు సన్నివేశాలకు కుదించారు, ఎలా ఉపయోగించుకోవాలో తెలియలేదు దర్శకుడికి. మొత్తంగా సీక్వెన్స్ లేకుండా పోయిందన్న టాక్ ఉంది.

# భోజ్‌పురి నటి ఆకాంక్ష దూబే ఆత్మహత్య కేసు

## పరారీలో ఉన్న సింగర్ సమర్ సింగ్ అరెస్ట్


భోజ్‌పురి నటి ఆకాంక్ష దూబే ఆత్మహత్య కేసులో పరారీలో ఉన్న సింగర్ సమర్ సింగ్ ను పోలీసులు ఘజియాబాద్ లో అరెస్టు చేశారు. మార్చి 26న ఆత్మహత్య ఆకాంక్ష దూబే వారణాసిలోని ఓ హోటల్ గదిలో ఆత్మహత్య చేసుకుంది. లైక్ హూన్ మై నాలైక్ నహిన్ సినిమా షూటింగ్ కోసం వెళ్లిన ఆమె ఆత్మహత్యకు సమర్ సింగ్, అతని సోదరుడు సంజయ్ సింగ్ ను బాధ్యులను చేస్తూ ఆకాంక్ష తల్లి ఆరోపించారు. దీంతో వారిద్దరిపై పోలీసులు గత కొన్ని రోజుల క్రితమే కేసు నమోదు చేశారు. అప్పట్నుంచి పోలీసులు పలు బృందాలుగా ఏర్పడి వివిధ చోట్ల దాడులు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఘజియాబాద్ లో సమర్ సింగ్ ఉన్నట్టు సమాచారం రావడంతో.. సోదాలు చేసి, అతన్ని అరెస్టు చేశారు. నటి ఆకాంక్ష దూబే ఆత్మహత్యాయత్నానికి కొన్ని గంటల ముందు ఇన్స్ స్టాగ్రామ్ లో లైవ్ వీడియో అప్పట్లో వైరల్ గా మారింది. ఈ వీడియోలో ఆకాంక్ష ఏడుస్తూ కనిపించడం అందర్నీ ఆందోళనకు గురి చేసింది. ఆ తర్వాత కొన్ని నిమిషాల్లోనే ఆమె ఆత్మహత్య చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

# పుష్ప ఎక్కడ?

## అప్డేట్ లోనూ నీయవ్వ తగ్గేదేలే !

అల్లు అర్జున్ అభిమానులకు కొంచెం ముందుగానే బర్తడే ట్రీట్ ఇచ్చేసింది పుష్ప 2 యూనిట్. వేర్ ఇస్ పుష్ప అంటూ 20 సెకండ్ల వీడియో బిట్ రిలీజ్ చేసి సినిమా మీద ఆసక్తి పెంచే ప్రయత్నం చేసిన సినిమా యూనిట్.... ఇప్పుడు ఏకంగా మూడు నిమిషాలకు పైగా నిడివి ఉన్న ఒక చిన్న వీడియోని రిలీజ్ చేసింది. ఈ వీడియోలో పుష్ప 2 సినిమా మీద ఒక్కసారిగా అర్చనాలతో పాటు ఆసక్తి పెంచే ప్రయత్నం చేసింది. తిరుపతి జైలు నుంచి తప్పించుకున్న పుష్ప మీద పోలీసులు కాల్పులు జరిపారని.. దాదాపు పది రౌండ్ల కాల్పులు జరిపడంతో ఆయన బతికి బట్టకట్టి అవకాశం లేదని క్లారిటీ ఇచ్చారు. అయితే బాకరావుపేట కొండమీద పుష్ప బట్టలు దొరికాయని పుష్ప మరణించి ఉంటాడనే అంచనాల నేపథ్యంలో పుష్ప వల్ల లాభపడిన అనేకమంది ప్రజలు రోడ్డు ఎక్కి ఆందోళన చేస్తుండగా పోలీసులు వారిని చదరగొడుతున్నట్లుగా చూపించారు. ఒకరకంగా పుష్ప మొదటి భాగం అంతా తనకోసం కష్టపడుతున్నట్లు చూపించగా తర్వాత పుష్ప ఆ డబ్బంతా ప్రజల కోసం ఖర్చుపెట్టినట్లుగా ఇప్పుడు విడుదల చేసిన వీడియోలో క్లారిటీ ఇచ్చారు. అంతేకాక పుష్ప చనిపోయినట్లు భావిస్తున్న అందరికీ ఒక్కసారిగా అడవిలో పులుల కోసం ఏర్పాటు చేసిన నైట్ విజన్ కెమెరాలు పుష్ప కనిపించేటట్టు చేయడంతో ఒక్కసారిగా సినిమా మీద అంచనాలు పెంచే ప్రయత్నం చేశారు. ఇక ఆ వీడియో .. అదేంటంటే.. మామూలుగా అడవిలో జంతువులను చూసి రెండడుగులు వేస్తారు కానీ పులే మనిషిని చూసి రెండడుగులు వెనక్కి వేస్తె ఆడు పుష్ప గాడు అంటూ ఓ డైలాగ్ ఉంది. ఇక ఈ డైలాగ్ తర్వాత పుష్ప ఎంట్రీ ఇస్తాడు. ఇది పుష్ప గాడి రూల్ అంటూ డైలాగ్ తో ఈ వీడియో ముగుస్తుంది. ఇక ఈ చిత్రాన్ని రూ. 350 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ సినిమాపై భారీ అంచనాలు అయితే నెలకొన్నాయి. ముఖ్యంగా బాహుబలి కేజీఎఫ్ లాంటి సినిమాల సీక్వెల్స్ మొదటి పార్ట్ కంటే కూడా సూపర్ డూపర్ హిట్ అయిన నేపథ్యంలో పుష్ప ది రూల్ కూడా అలాంటి సంచలనాలే నమోదు చేస్తుందని భావిస్తున్నారు. ఈ పుష్ప 2లో రష్మిక ఫిమేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నాడు.

# బలగం సినిమాకు అవార్డుల పంట



## దర్శకుడు వేణుకు అమెస్టర్ డామ్ అవార్డు

సరైన కంటెంట్ ఉంటే చిన్న సినిమారకి కూడా ప్రేక్షకులు పెద్ద విజయాన్ని అందిస్తారని 'బలగం' నిరూపించింది. దాదాపు అందరూ కొత్తవారే నటించిన ఈ చిత్రానికి మంచి సక్సెస్ అందించారు. దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి టిల్లు వేణు దర్శకత్వం వహించగా.. ప్రియదర్శి, కావ్య హీరో హీరోయిన్లుగా నటించారు. అయితే.. ఈ సినిమా స్థాయి తెలుగు రాష్ట్రాల్లోనే ఆగిపోలేదు. అంతర్జాతీయ స్థాయికి చేరింది.'బలగం' సినిమా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లోనూ హవా కొనసాగిస్తూ దూసుకుపోతోంది. ఇప్పటికే ఎన్నో అంతర్జాతీయ అవార్డులు అందుకున్న ఈ చిత్రం తాజాగా 'అరౌండ్ ఇంటర్నేషనల్ అవార్డ్స్ – ఆమ్‌స్టర్‌డామ్'లో మరో అవార్డు గెలుచుకుంది. ఈ చిత్రానికి గానూ ఉత్తమ దర్శకుడి విభాగంలో వేణు ఈ అవార్డును అందుకున్నాడు. చైనా, యూఎస్ వంటి పలు దేశాలకు చెందిన చిత్రాలను దాటి మరీ వేణు ఈ అవార్డును సొంతం చేసుకోవడం విశేషం. దీంతో వేణు ఆనందానికి అవధులు లేవు. దీంతో సోషల్ మీడియా వేదికగా ఈ సినిమాకి వచ్చిన అవార్డుల లిస్ట్ షేర్ చేసి తన సంతోషాన్ని పంచుకున్నాడు. 'బలగం' సినిమాకి గానూ వేణు యేల్దండి ఉత్తమ దర్శకుడిగా అవార్డు గెలుచుకున్నాడని చెప్పడానికి గర్వంగా ఫీలవుతున్నాను' అని రాసుకొచ్చాడు. అంతేకాకుండా.. ఈ అవార్డులకి సంబంధించిన విజేతల జాబితాకి సంబంధించిన పిక్‌ని వేణు షేర్ చేశాడు. కాగా.. 'వాషింగ్టన్ డీసీ ఇంటర్నేషనల్ సినిమా ఫెస్టివల్', 'ఒనికో ఫిల్మ్ అవార్డు' వంటి పలు ప్రతిష్టాత్మక అవార్డులను గెలుచుకున్న 'బలగం' ఖాతాలో తాజా అవార్డుతో మొత్తం 9 అవార్డులు చేరాయి. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ.. వేణుకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ చిత్రాన్ని చూసిన పలువురు నెటజన్లు సైతం చాలా సహజంగా ఈ మూవీని తెరకెక్కించారని ప్రశంసలు కురిపిస్తున్నారు. తెలంగాణ సంస్కృతి – సంప్రదాయాల నేపథ్యంలో ఈ సినిమాని దర్శకుడు వేణు తెరకెక్కించాడు. కుటుంబానికి చెందిన పెద్ద చనిపోయిన తర్వాత ఆయన పిండాన్ని పిట్ట ముట్టకపోవడం గురించి కథని గుండెలకు హత్తుకునేలా నడిపించాడు. కుటుంబ విలువలు, రక్త సంబంధం గురించి మనసుకి హత్తుకునేలా చూపించాడు.

# ఆనాడు నందిని అందుకే తిరస్కరించా

## నటుడు పోసాని కృష్ణమురళి

సినీ నటుడు పోసాని కృష్ణమురళీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తనకు నందీ అవార్డు రావడంపై స్పందించిన ఆయన దానిని తిరస్కరించడానికి గల కారణాలను తెలిపాడు. టెంపర్ సినిమాలో ఆయన పోషించిన పాత్రకు నంది అవార్డును ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. 'సినీ పరిశ్రమలో నంది అవార్డులకు ఎంతో ప్రత్యేకత ఉంది. గతంలో ఈ రెండు ప్రాంతాలకు ఈ రెండు, ఆ రెండు ప్రాంతానికి ఆ రెండు అవార్డులను ఇవ్వాలని అనుకునేవారు. దీనిపై నేను అప్పుడే ప్రశ్నించాను. ఎదురించాను. అందుకే పోసానికి నంది ఇవ్వకూడదు అనుకున్నారు. కొంత మంది రైటర్ లు, ఆర్టిస్టులు నందులను పంచుకునేవారు. నంది అవార్డులు పంచుకునే విషయంలో చాలా మంది దర్శక నిర్మాతలు నష్టపోయారు. అప్పట్లో ఓసారి నంది అవార్డ్స్ ని అనౌన్స్ చేశారు కానీ ఇవ్వలేదు. నా కర్మగాలి నాకు టెంపర్ మూవీకి నంది అవార్డు వచ్చింది. తప్పదు అన్నట్టుగా ఇచ్చారు. కానీ, నేను నంది ని తిరస్కరించాను. నాకు అది కమ్మ అవార్డు లాగా అనిపించింది. అందుకే దాన్ని



తిరిగిచ్చేశాను. ఈ అవార్డుల అంశంలో ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. పాత వాళ్లకు ఇవ్వాలా? లేదా కొత్త వారితో కొత్తగా స్టార్ట్ చేయాలా? అనే విషయంపై త్వరలోనే చర్చించి నిర్ణయం తీసుకుంటాం అంటూ కృష్ణమురళీ పేర్కొన్నాడు. ఏపీ ప్రభుత్వం సొంతంగా ప్రారంభిస్తోన్న ఏపీఎస్ఎఫ్ఎల్ ఛానెల్ కు పోసాని చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఇందుకోసం నిర్వహించిన కార్యక్రమంలో నటుడు అలీతో పాటుగా ఆయన పాల్గొన్నారు. విడుదలైన రోజే కొత్త సినిమాలను ఈ టీవీలో టెలికాస్ట్ చేయనున్నామన్నారు. ఒక్కో సినిమాకు రూ. 99 ఛార్జ్ చేస్తామని.. 24 గంటల లోపు ఎన్ని సార్లయినా సినిమాను చూడవచ్చన్నారు. ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే ఈ ఛానెల్ అందుబాటులో ఉంది. సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇక్కడ సినిమాలకు 90 శాతం సబ్సిడీ ఇవ్వబోతున్నాం. చిన్న సినిమాలకు ఎలాంటి డబ్బులు వసూలు చేయడం లేదు. వారికి అవసరమై ఆతిథ్యాన్ని కూడా అందంచనున్నాం అని పోసాని తెలిపారు.



# అమెజాన్‌లోకి వచ్చేసిన రంగమార్తాండ

క్రియేటివ్ దర్శకుడు కృష్ణ వంశీ లెటెస్ట్ సినిమా 'రంగమార్తాండ'. రమ్యకృష్ణ, ప్రకాశ్ రాజ్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ సినిమా మంచి రెస్పాన్స్‌ను అందుకుంది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకోవడంలో సక్సెస్ అయ్యింది. అయితే, ఓ వర్గం ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిందనే టాక్ కూడా ఉంది. దీంతో బాక్సాఫీస్ దగ్గర ఆశించిన రేంజ్ లో వసూళ్లు రాబట్టలేకపోయింది. కొన్ని సినిమాలు థియేటర్ ప్రేక్షకులను మెప్పించలేకపోయినా.. ఓటీటీలో మంచి రెస్పాన్స్ ను తెచ్చుకుంటాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమాను కూడా ఓటీటీలో విడుదల చేశారు. అమేజాన్ లో దీనిని ప్రసారం చేస్తున్నారు. తెలుగు టాప్ కమెడియన్ గా పేరున్న బ్రహ్మానందం సీరియస్ రోల్ లో కనిపించడం ఇందులో మరో విశేషం. శివాత్మిక రాజశేఖర్, సింగర్ రాహుల్ సిప్లిగంజ్, అనసూయ కీలక పాత్రల్లో నటించారు. మరాఠి సినిమా 'నటసామ్రాట్' కు ఇది రీమేక్ అన్న విషయం తెలిసిందే. రాఘవరావు అనే రంగస్థల కళాకారుడిగా ప్రకాశ్ రాజ్ కనిపిస్తాడు. రాఘవరావు తన జీవితంలో ఎదుర్కొన్న సంఘటనలు, సంఘర్షణను తెరపై చూపించే ప్రయత్నం చేశాడు దర్శకుడు. మరి ఇది ఓటీటీ ప్రేక్షకుల్లో ఎలాంటి స్పందనను తెచ్చుకుంటుందో వేచి చూడాలి.

# అక్కినేని అఖిల్ బర్త్‌డే

## ఏజెంట్ పోస్టర్ విడుదల చేసిన చిత్రబృందం



యంగ్ హీరో అఖిల్ అక్కినేని, సురేందర్ రెడ్డిల క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా చిత్రం 'ఏజెంట్' ఏప్రిల్ 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ జోరుగా మొదలయ్యాయి. ఏప్రిల్ 8 అఖిల్ అక్కినేని పుట్టినరోజు సందర్భంగా 'ఏజెంట్' మేకర్స్ ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ని విడుదల చేశారు. ఇందులో అఖిల్ అయ్యగారిని చూసిన ఫ్యాన్స్.. 'ఏమున్నాడురా బాబు'.. అనేలా కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ పోస్టర్‌లోఅఖిల్ మిషన్ గన్ పట్టుకుని తీక్షణంగా చూస్తున్నారు. పెద్ద యుద్ధం జరుగుతున్నట్లుగా ఆయన చుట్టూ ఉన్న లొకేషన్ చూస్తుంటే తెలుస్తుంది. ఓవరాల్‌గా మాత్రం ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచేదిలా ఉంది. వాస్తవానికి 'ఏజెంట్' చిత్రం ఈపాటికే విడుదలై ఉండాలి. కానీ వాయిదాల మీద వాయిదాలు పడుతూ.. ఎట్టకేలకు ఈనెల 28న థియేటర్లలోనికి రానుంది. ఇప్పటి వరకు ఈ సినిమాకు సంబంధించి విడుదలైన టీజర్, పాటలు సినిమాపై మంచి బజ్‌ని క్రియేట్ చేశాయి. ఇక రాబోయే ప్రమోషనల్ కంటెంట్ కూడా సినిమాని ఓ రేంజ్‌లోకి తీసుకెళతాయని మేకర్స్ చెబుతున్నారు. సురేందర్ రెడ్డి మునుపెన్నడూ చూడని అవతార్, పాత్రలో అఖిల్‌ని ప్రెజెంట్ చేస్తున్నాడు. ఈ చిత్రంలో మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి కీలక పాత్రలో కనిపించనున్నారు. అఖిల్ సరసన సాక్షి వైద్య హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి వక్కంతం వంశీ కథను అందించారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో.. ఏకకాలంలో ఈ చిత్రం విడుదలకానుంది.




PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com